# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
1-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 159

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## అప్పును నెత్తిన పెట్టిన కెసిఆర్

**పదేళ్లలో అప్పులే తప్ప అభివృద్ధి ఏదీ**

8.11 లక్షల కోట్లకు 90వేల కోట్లు వడ్డీల చెల్లింపు

మూసారాం బాగ్ బ్రిడ్జిని కూడా నిర్మించలేదు

తాము అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు

అంబర్‌పేటలో పదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు

అంబర్‌పేట సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. గతంలో 16 మంది ముఖ్యమంత్రులు కలిసి 60 ఏళ్లకు పైగా పాలించినా రాష్ట్ర అప్పులు రూ.70 వేల కోట్లుగా ఉండేవని, కేసీఆర్ మాత్రం తొమ్మిదేళ్ల పాలనలో అప్పులను భారీగా పెంచారని ఆరోపించారు.

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రూ.70 వేల కోట్ల అప్పును రూ.8.11 లక్షల కోట్లకు తీసుకెళ్లారని విమర్శించారు. ప్రస్తుతం ఆ అప్పులకు సంబంధించిన అసలు, వడ్డీ చెల్లింపుల



2లో

## తరానికొక్కడు.. అల్విదా లియోనల్ మెస్సీ

అంతర్జాతీయ పుట్‌బాల్ నుంచి రిటైరైన స్టార్



మెస్సీ ఒక ఉత్పాతం, మౌన ముని. ఎన్ని అడ్డంకులు, వివాదాలు ఎదురైనా తన ఆటతోనే సమాధానం చెప్పాడు తప్ప హద్దులు మీరిన సందర్భాలు చాలా తక్కువ. నిజానికి మెస్సీకి కోపం కూడా ఎక్కువే. కానీ దాని అవసరం ఎంతమేర ఉంటుందో అంతే చూపిస్తుంటాడు. కాబట్టే ఇవాళ ప్రపంచంలో ప్రతీ మూలన అభిమానులను సంపాదించుకున్నాడు.

2లో




## మదినిండా వెలిగొండ!



కరువు నేలకు తాకిన కృష్ణా జలాలు

సొరంగాలను చీల్చుకుంటూ వెళ్లిన కృష్ణమ్మకు చంద్రబాబు సాష్టాంగ నమస్కారం

వేడుకగా వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వెలిగొండ ప్రాజెక్టును ఏపీ సీఎం చంద్రబాబు జాతికి అంకితం చేశారు. సుదీర్ఘ కాలపు నిరీక్షణ ఫలించి వెలిగొండ కళ నెరవేరింది. దీంతో ఆ ప్రాంతం పులకించిపోయింది. ప్రతి ఒక్కరి హృదయం భావోద్వేగంతో నిండిపోయింది.

కరువు నేలపై కృష్ణమ్మ పరవళ్ళు తొక్కింది. సొరంగాలను చీల్చుకుంటూ రాయలసీమ సరిహద్దుకు చేరింది. పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి ఉరకలేస్తూ చేరుకుంది. ఈ సుందర దృశ్యం ఈరోజు ఆవిష్కృతం అయింది. మూడు దశాబ్దాల నిరీక్షణ ఫలించింది.

## తెలంగాణలో 'వెలిగొండ' ప్రకంపనలు!



మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అభ్యంతరాలు

తప్పు పడుతున్న సాగునీటి నిపుణులు

ఏపీ ది తప్పే కాదంటూ వ్యాఖ్యలు



## జనసేనలో బాలినేనికి నో ఛాన్స్!

ఆత్మీయ సమావేశానికి అందని ఆహ్వానం

మారిన రాజకీయ పరిస్థితులే కారణం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డిని

2లో

## కవిత కన్నీరు!

**నిజామాబాద్ సభలో తీవ్ర భావోద్వేగం**

తనను ఎందుకు జైల్లో పెట్టారో తెలంగాణ సమాజం ఆలోచించుకోవాలని విజ్ఞప్తి

గులాబీ పార్టీ పై విరుచుకుపడ్డ తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు




తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. రోజుకో మలుపు తిరుగుతున్నాయి. తెలంగాణలో రక్షణ సేన పేరుతో ప్రత్యేక పార్టీని ఏర్పాటు చేసుకున్న కవిత దూకుడు పెంచారు. నిజామాబాద్ వేదికగా భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఆ సభలో తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్నారు. తాను ఏ తప్పు చేశానని ఢిల్లీలోని బీహార్ జైలులో నిర్బంధించారో యావత్ సమాజం ఆలోచించాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ కోడలిగా.. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ప్రజల పక్షాన పోరాడిన తనను కక్షపూరితంగానే జైలుకు పంపారని గుర్తు చేశారు.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** దర్యాప్తు సంస్థలైన ఈ డి, సిబిఐ లు ఎన్ని రకాలు వేధించినా తాను అధైర్య పడలేదని చెప్పుకొచ్చారు. నిప్పులాంటి నిజాయితీ కలిగిన నిజామాబాద్ బిడ్డగా నిలబడ్డానని స్పష్టం చేశారు.

**సెంటిమెంట్ అస్త్రం..**

అయితే కవిత ఒక్కసారిగా సెంటిమెంట్ అస్త్రాన్ని బయటకు తీయడం విశేషం. సొంత గడ్డపై కార్యకర్తలు, ప్రజలను చూసినప్పుడు సహజంగానే మనసు బరువెక్కి కన్నీళ్లు వచ్చాయని.. అంతమాత్రాన తాను పిరికిదానిగా భావించవద్దని కవిత పేర్కొన్నారు. జైలు జీవితం వంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ.. ఏనాడు తన సిద్ధాంతాల నుంచి దారి తప్పలేదని పునరుద్ఘాటించారు. రాజకీయాల్లో తాను చూడని ఉన్నత పదవులు లేవని.. అనుభవించని అధికారం లేదని స్పష్టం చేశారు. ప్రజాసేవ పరమావధిగా తాను ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.

2లో

## వైయస్సార్సీపి రీఎంట్రీ!

తెలంగాణలో మళ్లీ యాక్టివ్

సారథ్యం వహించనున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

రాజన్న రాజ్యం తెస్తామని ప్రకటన





**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ పురుడుబోసుకోనుందా? మళ్లీ ఆ పార్టీ రీఎంట్రీ ఇస్తుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు

2లో

## ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్



గ్లోబల్ సమ్మిట్ కు పకడ్బందీగా ఏర్పాట్లు.

ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్‌రూమ్ ప్రారంభించండి

సీనియర్ అధికారులతో వివిధ కమిటీల ఏర్పాటు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు

2లో


## అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

కెనడా దారుణమైన దుర్వినియోగదారు

కెనడాలో ఉన్న కంపెనీలన్నీ అమెరికాకు వచ్చేయాలి

ట్రూత్‌లో ట్రంప్ వరుస పోస్టులు

**వాషింగ్టన్,హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకూ



2లో

## ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

22ఎతో ప్రజలను కాల్చుకు తింటున్నారు

ఇబ్బంది పడుతున్న దాదాపు 50 లక్షల మంది

సిద్ధిపేట ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి ధర్నా



**సిద్ధిపేట, (క్రైమ్ మిర్రర్):** భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన

# తెలంగాణలో 'వెలిగొండ' ప్రకంపనలు!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఏపీలో వెలిగొండ ప్రాజెక్టు జాతికి అందించారు చంద్రబాబు. కరువు నేలపై కృష్ణమ్మ జలాలను పారించారు. ఇప్పుడు అది తెలంగాణలో కాక రేపుతోంది. వెలిగొండ ప్రాజెక్టులోకి నీటిని తరలించడానికి తప్పుపడుతూ మాజీమంత్రి, గులాబీ పార్టీ కీలక నేత హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ అనుమతులు లేకుండా శ్రీశైలం నుంచి ఏపీ ప్రభుత్వం నీటిని తరలిస్తోందని.. ఇది తెలంగాణ హక్కులకు విఘాతం కలిగించే చర్యలంటూ విమర్శలు గుప్పించారు.



**రెండు రాష్ట్రాలకు నిర్దిష్ట కేటాయింపులు..**

వాస్తవానికి శ్రీశైలం ఉమ్మడి ప్రాజెక్టు నుంచి రెండు రాష్ట్రాలకు నిర్దిష్ట కేటాయింపులు, చట్టబద్ధమైన వాటాలు కూడా ఉన్నాయి. ఎగువ నుంచి శ్రీశైలానికి భారీగా వరద ప్రవాహాలు పోటెత్తుతున్న వేళ.. తెలంగాణ ప్రభుత్వం కూడా ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా నిరంతర విద్యుత్ ఉత్పత్తి చేస్తూ భారీగా నీటిని వినియోగించుకుంటుంది. అదే సమయంలో కల్వకుర్తి ఎత్తిపోతల సహా ఇతర వ్యవస్థల ద్వారా అవసరమైన మేర జలాలను తోడుకుంటుంది. అటువంటప్పుడు ఏపీ ప్రభుత్వం తన వాటా పరిధిలో ఉన్న శ్రీశైలం జలాలను తీవ్ర ఫ్లోరైడ్, కరువు పీడిత ప్రాంతాల దాహార్తిని తీర్చే వెలిగొండ ప్రాజెక్టుకు తరలించడంలో తప్పేంటి అన్న ప్రశ్నలు కూడా ఉన్నాయి.

**సెంటిమెంట్ అస్త్రంగా..**

ఏపీలో సాగునీటి ప్రాజెక్టుల ప్రారంభం వేళ సెంటిమెంట్ ను రగిలించడమే గులాబీ పార్టీ లక్ష్యం అన్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ఎలాంటి ప్రాజెక్టు వివాదాలు లేకుండా.. నికర, మిగులు జలాలు ఆధారంగా తన ప్రాంత ప్రజలకు ఏపీ ప్రభుత్వం నీటిని అందిస్తుంటే.. దానిని అడ్డుకునేలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని నీటిపారుదల నిపుణులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా నీటిని సద్వినియోగం చేసుకోవడం రెండు ప్రభుత్వాల బాధ్యత. చట్టబద్ధమైన కేటాయింపులు అయితే నిబంధనల ప్రకారం జరుగుతున్న నీటి తరలింపును కూడా.. తీవ్రమైన ఉల్లంఘన గా ప్రచారం చేయడం కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని కొట్టిపారేస్తున్నారు.

## తరానికొక్కడు.. అల్విదా లియోనల్ మెస్సీ

గతంలో ఫుట్‌బాల్ పీలే, మారడోనా సహా ఎందరో దిగ్గజ ఆటగాళ్లను అందించినప్పటికీ ఈ తరంలో మాత్రం మెస్సీనే దిగ్గజ ఆటగాడు. ఇంకా చెప్పాలంటే అతడో ఆరాధ్య దైవం. అలాంటి ఈ తరంలో ఫుట్‌బాల్ తెలిసినోడిని నిద్రలో నుంచి లేపి ఒక ఆటగాడి పేరు చెప్పమంటే మొదట వినిపించే పేరు లియోనల్ మెస్సీ. రెండు దశాబ్దాలుగా తన ఆటతో ఫుట్‌బాల్ అభిమానుల గుండెల్లో గుడి కట్టేసుకున్న మెస్సీ చూడాల్సినవన్నీ చూశాడు. ఎనిమిది సార్లు బాలన్ డీ ఓర్ అవార్డు, ఆరుసార్లు యూరోపియన్ గోల్డెన్ షేష్, ఎనిమిది సార్లు ఫిఫా బెస్ట్ ప్లేయర్, అలాగే 2025లో ఆల్‌టైమ్ బెస్ట్ ప్లేయర్‌గాను నిలిచాడు. తన కెరీర్‌లో లోటుగా ఉన్న ఫిఫా ప్రపంచకప్‌ను కూడా నాలుగేళ్ల కిందట ఖతార్‌లోనే అందుకున్నాడు. అల్విదా మెస్సీ.



లియోనల్ మెస్సీ పూర్తి పేరు లియోనల్ ఆండ్రెస్ మెస్సీ. 24 జూన్ 1987లో అర్జెంటినాలో జన్మించాడు. తండ్రి పేరు జార్జ్ మెస్సీ, తల్లి మారియా. చిన్నప్పటినుంచే మెస్సీ క్రీడలపై ఆసక్తి చూపేవాడు. మెస్సీని ఫుట్బాల్ క్రీడాకారుడిగా తీర్చి దిద్దడంలో అతని అమ్మమ్మ కీలక పాత్ర పోషించింది. మెస్సీ శిక్షణకు, మ్యాచులకు ఆమె తోడుగా వెళ్లడంతో పాటు, డబ్బులు ఇస్తుండేది. మెస్సీకి పదకొండు సంవత్సరాల వయసున్నప్పుడు ఆమె మరణించింది. ఆమె మరణాన్ని జీర్ణించుకోలేకపోయాడు. ఆ తర్వాత చాలా ప్రమాదకరమైన వ్యాధితో మెస్సీ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సకాలంలో చికిత్స దొరక్క చాలా ఇబ్బందులు పడ్డాడు. కుటుంబమంతా శ్రమించి అతని వైద్యానికి డబ్బులు సమకూర్చేది. దాదాపు చావు అంచుల్లోకి వెళ్లిన మెస్సీకి.. బార్సీలోనాకు చెందిన కోచ్ సాయం చేశాడు. బదులుగా బార్సీలోనా జట్టుకు మెస్సీ ఆడాల్సి ఉంటుందని కండిషన్ పెట్టాడు. దీనికి మెస్సీతో పాటు కుటుంబం మొత్తం అంగీకరించింది. మెస్సీ కోలుకున్న తర్వాత కుటుంబం మొత్తం స్పెయిన్కు షిఫ్ట్ అయింది. 2003లో మెస్సీ తన మొదటి ఫుట్బాల్ మ్యాచ్ ఆడాడు.

**2007లో అంతర్జాతీయ అరంగేట్రం**

మెస్సీ ప్రదర్శనకు అవక్కాయిన సెలెక్టర్లు.. అంతర్జాతీ మ్యాచ్‌ల్లో ఆడే అవకాశం కల్పించారు. 17 ఆగస్టు 2007న మెస్సీ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత మెస్సీ ఎప్పుడూ వెనుదిరిగి చూడలేదు. ఒకదాని తర్వాత ఒకటి సాధించుకుంటూ వెళ్లాడు. రికార్డులు సృష్టించాడు. 2012లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. గిన్నిస్ వరల్డ్ రికార్డులోనూ చోటు దక్కించుకుంటున్నాడు. 2022 ఫిఫా ప్రపంచ కప్, ఒలింపిక్ స్వర్ణం, అనేక క్లబ్, వ్యక్తిగత ట్రోఫీలు గెలుచుకున్నాడు. ఎనిమిదిసార్లు ప్రతిష్టాత్మక బాలన్ డీ ఓర్ అవార్డును గెలుచుకున్నాడు.

# మదినిండా వెలిగొండ!

**మూడు దశాబ్దాల కిందట..**

సరిగ్గా మూడు దశాబ్దాల కిందట ముఖ్యమంత్రి చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆయన హయాంలోనే ఆ ప్రాజెక్టు నిర్మితమై.. జాతికి అందిస్తున్న వేళ సీఎం చంద్రబాబు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. కొండలను తులిచి నిర్మించిన సుదీర్ఘ సొరంగం నుంచి దూసుకొచ్చిన పవిత్ర కృష్ణా జలాలకు.. ఆయన భక్తిశ్రద్ధలతో చేతులెత్తి మొక్కారు. సాష్టాంగ నమస్కారం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి.. పసుపు కుంకుమలు, పూలు సమర్పించి జల హారతి ఇచ్చారు. ప్రాజెక్టు వద్ద ఉద్భవించిన ఆ జల ధారణ చూస్తూ ఆయన కళ్ళు ఆనంద భాష్పాలతో చెమగిల్లడం.. అక్కడ ఉన్న ప్రతి ఒక్కరిని కదిలించింది. ప్రజల జయ జయ ద్వానాల నడుమ ఉరకలెత్తిన ఉత్సాహంతో కృష్ణమ్మ ఆ నేలను తాకింది.



**చంద్రబాబు కీలక ప్రసంగం..**

ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రసంగం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీళ్లు విడుదల కావడం తన జీవితంలో మరిచిపోలేని అత్యంత సంతృప్తికరమైన రోజుగా పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల రక్త కన్నీరు.. ఫ్లోరైడ్ రక్కసి బారినపడి వంకర బోయిన కాళ్లు, చేతులతో నరకం అనుభవించిన తల్లులు, బిడ్డల ఆక్రందనలకు ఇది శాశ్వత విముక్తి. ఈ ప్రాజెక్టు ద్వారా నీరు పారించడం నా జీవిత ఆశయం. ఈరోజు కృష్ణమ్మను ఈ గడ్డపై చూడడం ఒక పునర్జన్మ లాంటి అనుభూతి అంటూ ఆయన గద్గద స్వరంతో మాట్లాడారు.

**అందరికీ అభినందనలు..**

మరోవైపు ప్రాజెక్టు పరిధిలోని సొరంగా నిర్మాణ పనులు పూర్తి చేయడానికి కృషి చేసిన ఇంజనీర్లు, కార్మికుల సేవలను కొనియాడారు. సాంకేతికంగా అత్యంత క్లిష్టతరమైన నల్లమల అటవీ భూ గర్భంలో టన్నెల్ బోరింగ్ మెషిన్లతో ఎల్ల తరబడి పోరాడి.. ఎన్నో అడ్డంకులను అధిగమించి ఈ కలను సాకారం చేసిన ఇంజనీరింగ్ బృందాన్ని, ప్రాజెక్టు కోసం భూమి ఇచ్చిన నిర్వాసితులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఎంతటి సంక్షోభాలైనా వెనుకడుగు వేయకుండా అనుకున్న లక్ష్యాన్ని సాధించి ప్రజల పాదాల చెంతకు కృష్ణా జలాలు తెచ్చామని స్పష్టం చేశారు.

**ఆనందంలో ప్రజలు..**

మరోవైపు కృష్ణా జలాలు కరువు నేలకు తాకాయి అన్న వార్త తెలియగానే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని పల్లె నా సంబరాలు నిన్నంటాయి. కరువు నేలల్లో పండుగ వాతావరణం నెలకొంది. రైతాంగం, మహిళలు బాణాసంచ కాల్చి, స్వీట్లు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. తరతరాలుగా తాగునీటికి, సాగునీటికి నోచుకోని వలసలు వెళ్లిన పల్లెలకు ఈ కృష్ణా జలాలు సరికొత్త ప్రాణవాయువును అందించాయి. వెలిగొండ సహకారంతో ఈ ప్రాంత భవిష్యత్తు బంగారు మయంగా మారనుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# వైయస్సార్సీపి రీఎంట్రీ!

(మొదటి పేజీ తరువాయి)

అదే అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రజా సమస్యలు పూర్తిగా పక్కదారి పడుతున్నాయని.. ఈ తరుణంలో మార్పు దిశగా బలమైన అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నారై టీం ప్రతినిధులు నిర్వహించిన ప్రత్యక్ష ట్విట్టర్ స్పేస్ లో కీలక వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. దీంతో తెలంగాణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీఎంట్రీ ఉంటుందా అన్న అనుమానాలు మరింత పెరుగుతున్నాయి. తెలంగాణలో ప్రజలకు మేలు చేసే ఒక బలమైన రాజకీయ వేదికను పునర్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నానని.. అందుకే గత కొన్ని నెలలుగా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిర్భయంగా ఖండిస్తున్నానని గుర్తు చేశారు రాజగోపాల్ రెడ్డి.

**రాజశేఖర్ రెడ్డి పాలన గుర్తుచేస్తూ..**

మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనను గుర్తు చేశారు. ఆయన సంక్షేమ పంథానే తనకు ఆదర్శంగా చెప్పుకొచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో సంక్షేమ వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి ఎంతో కీలకమైన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం చెల్లించలేని దయనీయ స్థితిలో ఉందని విమర్శించారు. రాజకీయానికి కేవలం వ్యాపారంగా మార్చుకొని.. పైసలు సంపాదించడమే ధ్యేయంగా వచ్చిన వాళ్ళు రాజకీయాల్లో శాశ్వతంగా నిలబడలేరని చెప్పుకొచ్చారు.



**అవినీతిపై సమరం..**

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పెరిగిందని సంచలన వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. ఒకప్పుడు నగరాలకే పరిమితమైన అవినీతి నేడు గ్రామీణ ప్రాంతాలకు చేరిందంటూ వ్యాఖ్యానించారు. రైతుబంధు లాంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఒక చేతితో రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు నటిస్తూనే.. మరో చేతిలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు పెంచి ఆ డబ్బును ప్రజల నుంచి దారుణంగా గుంజుకుంటుందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు సంక్షేమం అందించడం కంటే వారికి తీవ్ర నష్టాన్ని చేకూరు వస్తున్నాయని మండిపడ్డారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వర్ణ యుగాన్ని మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా త్వరలో ఒక సంచలనాత్మక నిర్ణయం ఉంటుందని తేల్చి చెప్పారు. దీంతో మళ్లీ తెలంగాణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీఎంట్రీ ఉంటుందన్న సంకేతాలు ఇచ్చారు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రరూపం దాల్చుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు కెనడా ప్రధాని మార్క్ కార్నీ సహా ఇతర నేతలు గట్టిగా బదులు ఇస్తుండటంతో రెండు దేశాలు సంబంధాలు దిగజారుతున్నాయి. ఈ క్రమంలోనే ట్రంప్ మరోసారి ఆ దేశంపై విరుచుకుపడ్డారు. తమకు కెనడా నుంచి ఏమీ వద్దని పేర్కొన్న ఆయన తమ సుంకాలను తప్పించుకునేందుకు అక్కడి కంపెనీలన్నీ అమెరికాకు తరలివచ్చేయాలని సూచించారు. ఆ దేశం దారుణమైన దుర్వినియోగదారు అని మండిపడ్డారు. ఈ మేరకు ట్రూత్‌లో వరుస పోస్టులు పెట్టారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నానని ప్రకటించిన సమయంలోనే డెట్రాయిట్‌లోని కీలక ఫ్యాక్టరీని మూసివేయడానికి ఫోర్డ్ సిద్ధమైంది. ఎన్నికల్లో నేను ఆధిక్యంలోకి రావడంతో ఏం జరుగుతుందో చూద్దామని ఆ సంస్థ వేచి చూసింది. ఇప్పుడు నిరంతరాయంగా నడుస్తూ.. భారీగా లాభాలను ఆర్జిస్తోంది. జనరల్ మోటార్స్, ఇతర సంస్థల విషయంలో ఇలాంటి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. సుంకాల వల్లే ఇదంతా జరిగింది. మనకు కెనడియన్ కార్లు, పరికరాలు సహా ఏమీ వద్దు. కెనడాతో వాణిజ్యంలో అమెరికా ఏటా 60 బిలియన్ డాలర్లకుపైగా నష్టపోతోంది. దశాబ్దాలుగా ఈ దోపిడీ జరుగుతోంది. ఏనాడో మననుంచి లాగేసుకున్న వ్యాపారాలన్నీ సుంకాలను తప్పించుకోవడానికి ఇప్పుడు అమెరికాకు బారులు తీరుతున్నాయి. కెనడా పట్ల కఠిన వైఖరిని అవలంబించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని ట్రంప్ విమర్శలు చేశారు. అమెరికా-కెనడా మధ్య వాణిజ్య ఒప్పందం చివరి నిమిషంలో రద్దయింది.

## తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి చర్యలు

**మహబూబ్‌నగర్‌లో ఆధునీకరణ పనులు పరిశీలించిన కిషన్ రెడ్డి**

మహబూబ్‌నగర్: తెలంగాణ రాష్ట్రంలోని రైల్వేల అభివృద్ధికి అంకితభావంతో తాము పనిచేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొత్త రైల్వే ట్రాక్‌లు, వాటిని ఉన్నతీకరణ చేసే విధంగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆధునికీకరణ పనులు కొనసాగుతున్న రైల్వేస్టేషన్ పనులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణసోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్‌ను రైల్వేహబ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. 5 వందేభారత్ రైళ్లను కేంద్రప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిందని ప్రస్తావించారు. మోదీ హయాంలోని పదేళ్లలో 100 కొత్త రైళ్లను తెలంగాణలో అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు.

# జనసేనలో బాలినేనికి నో ఛాన్స్!

జనసేన దూరం పెడుతుందా? అందుకే తాజాగా జరిగిన ఆత్మీయ సమావేశానికి ఆయనకు ఆహ్వానం లేదా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.. పవన్ కళ్యాణ్ బాలినేని విషయంలో ప్రత్యేక ఆసక్తితో ఉండేవారు. అందుకే జనసేనలో చేరుతామంటే సాదరంగా ఆహ్వానించారు. కానీ పార్టీలో చేరాక కూటమిలో ఆయన ప్రవర్తిస్తున్న తీరుతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే ఆయనను పక్కన పెడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పుడు జనసేన ఆత్మీయ సమావేశానికి ఆయనకు ఆహ్వానం లేకపోవడం కొత్త చర్చకు దారితీస్తోంది. ఇటీవల జరిగిన పరిణామాలతోనే ఆయనను పక్కన పెట్టినట్లు తెలుస్తోంది.



**వైసీపీని విభేదించి..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విభేదించి బాలినేని శ్రీనివాస్ రెడ్డి జనసేనలో చేరారు. అయితే ఆయనకు ఎమ్మెల్సీ పదవితో పాటు జనసేనలో క్రియాశీలక పాత్ర ఇస్తామన్న హామీ తోనే ఆయన పార్టీ మారినట్లు అప్పట్లో ప్రచారం నడిచింది. అందుకు తగ్గట్టుగానే బాలినేని శ్రీనివాస్ రెడ్డికి ఎనలేని ప్రాధాన్యం దక్కింది. కానీ ఇటీవల టిడిపి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనతో తీవ్రస్థాయిలో విభేదాలు ఏర్పడ్డాయి. ఒకరిపై ఒకరు విరుచుకుపడ్డారు. ఈ పరిస్థితుల్లో బాలినేని వైఖరితో కూటమికి ఇబ్బందికర పరిస్థితులు వస్తున్నాయని పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదులు వెల్లువెత్తినట్లు తెలుస్తోంది. అందుకే బాలినేని పవన్ పక్కన పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది.

**సుదీర్ఘ నేపథ్యం..**

బాలినేని శ్రీనివాస్ రెడ్డికి సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. యువజన కాంగ్రెస్ ద్వారా ఆయన పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. 1999లో తొలిసారిగా ఆయన ఎమ్మెల్యే అయ్యారు. రాజశేఖర్ రెడ్డి ప్రాద్బలంతోనే ఆయన రాజకీయంగా ఎదిగారు. 2009లో గెలిచిన బాలినేని తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. అందుకే ఆయన అకాల మరణంతో జగన్మోహన్ రెడ్డి వెంట అడుగులు వేశారు. మంత్రి పదవిని వదులుకొని మరి వైసీపీలో చేరారు. కానీ 2014 ఎన్నికల్లో బాలినేనికి ఒంగోలు నియోజక వర్గంలో ఓటమి ఎదురైంది. అయినా సరే జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీగా ఆయనకు అవకాశం ఇచ్చారు. 2019లో బాలినేని గెలిచేసరికి తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే కొద్ది రోజులకే మంత్రివర్గ విస్తరణలో తొలగించేసరికి తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ తరఫున ఓడిపోయారు బాలినేని. పార్టీ సైతం ఓడిపోవడంతో బయటకు వచ్చేసారు. జనసేనలో చేరారు. అయితే ఇప్పుడు జనసేనలో ఆయనకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

**అనేక రకాల అనుమానాలు..**

బాలినేని జనసేనలో చేరినప్పుడే రకరకాల అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయినా సరే పవన్ తనకు ప్రాధాన్యం ఇస్తారని బాలినేని భావించారు. అందుకు తగ్గట్టు పరిస్థితులు నడిచాయి. కానీ ఇప్పుడు జనసేన కీలక ఆత్మీయ సమావేశానికి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం లేకపోవడం కొత్త చర్చకు దారి తీస్తోంది. నాదెండ్ల మనోహర్ తో పాటు నాగబాబు నేతృత్వంలో రాష్ట్రస్థాయిలో ఒక ఆత్మీయ సమావేశం జరిగింది. కానీ బాలినేనికి ఆహ్వానం లేదు. ఇటీవల టిడిపి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తో ఆయనకు ఒక విమర్శల యుద్ధం నడిచింది. ఆ కారణంతోనే ఆయనకు ఆహ్వానం లేదని ప్రచారం నడుస్తోంది. అందులో ఎంత నిజం ఉందో తెలియాలి.

# అప్పను నెత్తిన పెట్టిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కోసం ప్రతి నెలా భారీ మొత్తాన్ని కేటాయించాల్సి వస్తోందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కారణంగా ఏడాదికి సుమారు రూ.90 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న సమయంలోనే డిసెంబర్ 7న ప్రభుత్వం తమ చేతుల్లోకి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం తమపై భారీగా ఆర్థిక భారాన్ని మోపి వెళ్లిందని విమర్శించారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో సిఎం మాట్లాడారు. అంబర్‌పేటలో ఏ కార్యాలయాలూ లేవు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొంచెం వర్షం వస్తే మూసారాంబాగ్ బ్రిడ్జి మునిగేది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు బ్రిడ్జి కట్టలేకపోయిందన్నారు. కానీ తాము రెండేళ్లలోనే వంతెనను పూర్తి చేశాం. ఊరి బయట పది కిలోమీటర్ల అవతల డబుల్ బెడ్ రూంలు కడితే ఇక్కడ ఉన్న వాళ్లకు అవి ఎలా ఉపయోగపడతాయి? అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టాలని కంకణం కట్టుకున్నాం. బతుకమ్మ కుంటను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసింది ఎవరో తెలియదా? ఈరోజు బతుకమ్మ కుంట పేదలకు అంకితం అయింది. విమానం నుంచి పూలు చల్లిన ఎడ్ల సుధాకర్.. మళ్లీ బతుకమ్మ కుంటను ఆక్రమించాలని చూస్తున్నారు. ఆయన వెనుక ఉన్నదెవరో ఆలోచించాలన్నారు. హైడ్రాపై, నాపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి.





కబ్జాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. 2023 డిసెంబర్ 7న మీ ఆశీర్వాదం వల్ల ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 1000 రోజులు పూర్తయింది. రేవంత్ రెడ్డిపై బురద చల్లడానికి కొన్ని అల్లరి మూకలు బయల్దేరాయి. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టలేదని ఎద్దేవా చేశారు. మేం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది. ఏడో తేదీ వచ్చినా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. రూ.70 వేల కోట్ల అప్పును.. 9 ఏళ్లలో రూ.8.11 లక్షల కోట్లకు చేర్చారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్య మధ్యలో నన్ను బెదిరిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కసారైనా ఒకటో తేదీనా జీతాలు ఇవ్వకుండా ఉన్నామా? ఆనాడు పరిపాలన ఎలా ఉందో.. నేడు ఏవిధంగా ఉందో ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై కూడా రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రిటైర్మెంట్ బకాయిల రూపంలో రూ.6 వేల కోట్లను వంద రోజుల్లో చెల్లించామని తెలిపారు.కేసీఆర్ హయాంలో నిలిచిపోయిన పీఆర్సీని తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధ రించామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలోనూ తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని రేవంత్ తెలిపారు. 32 నెలల్లో ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నప్పటికీ ఆర్టీసీకి ఆర్థిక నష్టం రాకుండా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తోందని వివరించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 2024 జనవరి 1 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని సీఎం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గతంలో ఆరు నెలల పాటు జీతాలు ఆలస్యమయ్యేవని, ఇప్పుడు ఐదో తేదీకే జీతాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రిటైర్మెంట్ వయసు పెంపు, రూ.8 వేల కోట్ల బకాయిల భారాన్ని కూడా గత ప్రభుత్వం తమపై వదిలి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఉద్యోగులు గత పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులను పోల్చి చూడాలని సూచించారు.

# కవిత కన్నీరు!

**గులాబీ పార్టీ కార్నర్..** మరోసారి గులాబీ పార్టీని కార్నర్ చేశారు కవిత. పార్టీ కోసమే తాను జైలుకు వెళ్లాల్సి వచ్చిందని ఒకప్పుడు చెప్పిన నాయకత్వం.. ఇప్పుడు ఏ కారణంతో తనను పార్టీ నుంచి దూరం పెట్టాలని చూస్తుందో సమాధానం చెప్పాలని కవిత సూటిగా ప్రశ్నించారు. ఇంతటి త్యాగాలు చేసిన తనను పార్టీ నుంచి ఎందుకు బయటకు పంపాల్సి వచ్చిందో ప్రజలకు వివరించాలని నిలదీశారు. తెలంగాణ కోసం ఇంకా చేయాల్సిన బాధ్యతలు, కర్తవ్యాలు ఉన్నందునే గట్టి పట్టుదలతో నిలబడ్డామని.. కేవలం స్వార్థ పదవుల కోసమే రాజకీయాలు చేయలేదని కవిత స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో ఎలాంటి అడ్డంకులు, కుట్రలు ఎదురైనా ప్రజాక్షేత్రంలోనే ఉండి ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తానని తేల్చి చెప్పారు. కవిత చేసిన ఈ భావోద్వేగ ప్రసంగం, గులాబీ పార్టీ వైఖరి పై సంధించిన ప్రశ్నలు తెలంగాణ సమాజంలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

## ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

హైదరాబాద్: ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ -2026 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సబ్‌కమిటీ సభ్యులు, ఐటీ?పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. సమ్మిట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన నిర్ణయాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్‌రూమ్ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. రోజువారీగా ఏర్పాట్ల పురోగతిని పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని ఈ వార్‌రూమ్ ద్వారా మరింత బలోపేతం చేయాలని అన్నారు. సమ్మిట్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్ల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కమిటీకి సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించాలని ఆదేశించారు. అడ్వైజరీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, హాస్పిటాలిటీ కమిటీ, ప్రోగ్రామ్ డిజైనింగ్ కమిటీ, మీడియా?కాంటాక్ట్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ, ఎంఓయూ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేసి, సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026కు ప్రత్యేకమైన లోగోను రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి , వారితో సమావేశాలు నిర్వహించి సమ్మిట్ కార్యాచరణపై చర్చించాలని తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వివరించేలా కార్యక్రమ రూపకల్పన ఉండాలని సూచించారు. సమ్మిట్‌కు విస్తృత అంతర్జాతీయ, జాతీయ ప్రచారం కల్పించడంలో భాగంగా అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో దేశ రాజధాని ఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. విదేశీ దౌత్యవేత్తలు, కేంద్ర మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న తెలంగాణ అధికారులు, ఇతర ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?2026పై ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసి సమ్మిట్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, వివిధ రంగాల్లో అభివృద్ధి అవకాశాలను ప్రచారంలో ప్రధానంగా ప్రదర్శించాలని తెలిపారు.

## కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

**వేయి రోజుల్లో కెసిఆర్‌కు కోటి 24 లక్షల 40 వేల జీతభత్యాలు**

**ఆందోళనలకు పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,ఆగస్ట్31(ఆర్ఎన్ఎ): కేసీఆర్ 1000 రోజుల్లో కోటి 24 లక్షల 40 వేల రూపాయలు జీతం తీసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు ఉద్యోగానికి హాజరు కాకపోతే డిస్మిస్ చేస్తారు. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి. ప్రతిపక్ష నాయకుడి హోదా ఉన్నందుకు ఆయనకు ఇన్నిరోజులు సెక్యూరిటీ, ఇల్లు, బు÷-లలెట్ ప్రూఫ్ వాహనాలు తదితర వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసింది. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. ఆయన రాజీనామా కోరుతూ ప్రజలు ఊరూరా ఆందోళనలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంబర్‌పేట సభలో సిఎం మాట్లాడుతూ కేసీఆర్‌కు.. నాకు పోలిక ఏంటి..? కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబ సభ్యులు, బంధువులకు పదవులు కట్టబెట్టారు. నేను సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదవులు ఇచ్చాం. దేశంలోనే ప్రధాన ప్రతిపక్ష నేత వైఫల్యం చెందిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. పదేళ్లలో మీరు ఏం చేశారో.. రెండున్నరేళ్లలో.. మేం ఏం చేశామో అసెంబ్లీలో చర్చకు సిద్ధం. ఈ వెయ్యి రోజుల్లో జనం కోసం కేసీఆర్ ఒక్కసారైనా బయటకు వచ్చారా? ఈ వెయ్యి రోజుల్లో ప్రధాన ప్రతిపక్ష నేత రూ.22.24 కోట్ల ప్రభుత్వ వేతనం తీసుకున్నారు. రేపటి నుంచి 6 రోజులపాటు ప్రధాన ప్రతిపక్ష నేత రాజీనామా చేయాలంటూ ఆందోళనలు చేయాలి.' అని ప్రతిపక్ష నేతపై సీఎం రేవంత్ ఘాటైన విమర్శలు చేశారు. ఉస్మానియా ఆసుపత్రిని 2 వేల పడకలతో కడుతున్నాం.

## ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పు జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తప్పును మాత్రం సరిదిద్దుకోవడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ ఎస్ అయినా.. నేడు కాంగ్రెస్ అయినా టైటిల్ మారింది తప్ప, దోపిడి విధానాలు మారలేదని వ్యంగ్యంగా అన్నారు. 03 సర్వే నెంబర్‌లో కేవలం రెండు ప్లాట్లు సమస్యల్లో ఉంటే వేలాది ఎ÷-లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. అదే సర్వే నెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు మాత్రం 22 ఏ నుంచి బయటకు ఎలా వచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. పేదల భూములు గుంజుకుని ప్రభుత్వం అమ్ముకుంటున్నదని విమర్శించారు. మ భూములు కాపాడండంటూ పేద రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. 22 ఏ నిషేధిత జాబితాపై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22 ఏపై స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రైతుల కోసం బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. వారి కోసం జైలుకైనా వెళ్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రారంభమయ్యే లోపు ప్రభుత్వం 22ఏ రద్దుపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీజేపీ చీఫ్ రామచందర్ రావు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు, పేదలకు న్యాయం అన్నారని ఆ పార్టీ నేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. కానీ ఇప్పుడు పేదలు, రైతుల పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పయింది సరి చేస్తామన్నారని చెప్పారని.. కానీ పేదలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ÷ఔములు విక్రయిస్తేనే రాష్ట్రాభివృద్ధి అంటున్నారని రేవంత్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. భూమి విక్రయాలను గొప్పగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 22 ఏ రైతుల భూమి మీద పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు కష్టం వస్తే తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. భూభారతి తెస్తే రైతు కష్టం తీరుతుందని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇల్లు, రెవెన్యూ మంత్రి భూములు కూడా 22 ఏలో పడ్డాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు ఇప్పుడు ప్రజలకు చూపాలని డిమాండ్ చేశారు. గుంపు మేస్త్రి దరఖాస్తు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మీ భూములు ఏ దరఖాస్తులు లేకుండా 22 ఏలో నుంచి ఎలా తీసేస్తారని ఈ సందర్భంగా వారిని సూటిగా ప్రశ్నించారు. మరి రైతుల భూములు ఎందుకు తియడం లేదని వారిని సందేహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలో భూములు ఎవరికి తెలియకుండా మాయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## శ్రీధర్ బాబుతో జర్మన్ ప్రతినిధి బృందం భేటీ

**సెమీ కండక్టర్ రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం**

హైదరాబాద్: తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో జర్మన్‌కు చెందిన జీఐబీఏ ప్రతినిధులు సోమవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు. సెమీ కండక్టర్ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. జర్మనీ కంపెనీలను ప్రోత్సహించాలని జీఐబీఏ ప్రతినిధులను మంత్రి కోరారు. తెలంగాణను సెమీ కండక్టర్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. సెమీ కండక్టర్స్, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు.

## తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి చర్యలు

**మహబూబ్‌నగర్‌లో ఆధునీకరణ పనులు పరిశీలించిన కిషన్ రెడ్డి**

మహబూబ్‌నగర్: తెలంగాణ రాష్ట్రంలోని రైల్వేల అభివృద్ధికి అంకితభావంతో తాము పనిచేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొత్త రైల్వే ట్రాక్‌లు, వాటిని ఉన్నతీకరణ చేసే విధంగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆధునికీకరణ పనులు కొనసాగుతున్న రైల్వేస్టేషన్ పనులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణసోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్‌ను రైల్వేహబ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. 5 వందేభారత్ రైళ్లను కేంద‌ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిందని ప్రస్తావించారు. మోదీ హయాంలోని పదేళ్లలో 100 కొత్త రైళ్లను తెలంగాణలో అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు. తెలంగాణలో

42 రైల్వేస్టేషన్లను ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొచ్చారు. 2014కు ముందు రైల్వేస్టేషన్లు అధ్వానంగా ఉండేవని.. కానీ నేడు మోదీ హయాంలో పరిస్థితి మారిందని తెలిపారు. ప్రయాణికులు భాగస్వాములైతే స్వచ్ఛ స్టేషన్లు సాధ్యమవుతాయని వివరించారు. రైల్వేస్టేషన్లు ఏయిర్‌పోర్టు స్థాయిలో ఉండాలన్నదే ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యమని ఉద్ఘాటించారు. 2014కు ముందు ఉమ్మడి రాష్ట్రంలో రూ.886 కోట్ల రైల్వే బడ్జెట్ ఉంటే 2026-27 బడ్జెట్లో తెలంగాణకే రూ.5454 కోట్లను కేంద్రం కేటాయించిందని కిషన్‌రెడ్డి తెలిపారు. స్వాతంత్యం÷-ర వచ్చినప్పటి నుంచి తెలంగాణలో రైల్వే రంగం నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. దేశంలో 7 బు÷-లలెట్ ట్రైన్స్ ప్రవేశపెడితే.. తెలంగాణకు మూడు ఇచ్చామని.. ఇది రైల్వేరంగంలో సువర్ణాధ్యాయమని నొక్కిచెప్పారు. రూ.5 లక్షల కోట్లతో బు÷-లలెట్ ట్రైన్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరగకుండా దేశంలోనే తొలిసారిగా కవచ్ ప్రాజెక్ట్‌ను తెలంగాణలో ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## శాతవాహన వసతి గృహాలకు మంత్రి పొన్నం శంకుస్థాపన

సిద్ధిపేట:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దన్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ సమీపం ఉమాపూర్‌లోని శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు సంబంధించి సుమారు రూ. 15 కోట్లతో నిర్మించనున్న వసతి గృహ భవనాలకు సోమవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం ప్రారంభించిన ఈ కళాశాలలో ప్రవేశాల సంఖ్య 175కు పెరిగిందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులను తీసుకొస్తానన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాల హాస్టల్ భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు.



# హిమాలయమాల్లో వాటర్ బాంబ్స్!

**నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు మరోసారి హిమాలయ ప్రాంతాల్లోని హిమానీనద సరస్సులపై ఆందోళనలను పెంచాయి. ముఖ్యంగా భారత్ ఎగువన హిమాలయాల్లో హిమానీ నదాల పరిస్థితిపై ఆందోళన కలుగుతోంది. మనదేశంలో అలాంటి ఉపద్రవమే జరిగితే పలు రాష్ట్రాలు కొట్టుకుపోక తప్పదు. హిమానీనదాల కరిగే ప్రక్రియలో ఏర్పడే సరస్సుల్లో భారీ మొత్తంలో నీరు నిల్వ ఉంటుంది. వీటిని నియంత్రించే సహజ మంచు, రాళ్ల లేదా మట్టి అడ్డంకులు బలహీనపడితే ఒక్కసారిగా నీరు బయటకు దూసుకెళ్లే ప్రమాదం ఉంటుంది. భారీ వర్షాలు, హిమానీనదాల కరుగుదల, కొండచరియలు విరిగిపడటం, భూకంపాలు వంటి కారణాలతో సరస్సు అడ్డంకులు తెగిపోతే దిగువ ప్రాంతాలకు ఒక్కసారిగా భారీగా నీరు, బురద, రాళ్లు, మట్టి కొట్టుకురావచ్చు. అందుకే ప్రమాదకర హిమానీనద సరస్సులను నిపుణులు కొన్నిసార్లు 'వాటర్ బాంబ్స్'గా అభివర్ణిస్తారు.**



నేపాల్‌లో జరిగిన వరదలు హిమాలయ ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు ఎంత వేగంగా భారీ విపత్తులుగా మారగలవో మరోసారి చూపిస్తున్నాయి. ముఖ్యంగా హిమానీనద సరస్సుల సంఖ్య, వాటి నీటి నిల్వ సామర్థ్యం, వాతావరణ మార్పుల ప్రభావం, పర్వత ప్రాంతాల్లో పెరుగుతున్న నిర్మాణాలు వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. హిమాలయాల్లోని హిమానీనద సరస్సుల ప్రమాదాన్ని నిర్లక్ష్యం చేస్తే, పర్వత ప్రాంతాలతో పాటు దిగువ మైదాన ప్రాంతాల్లోనూ భారీ వరదలు సంభవించే అవకాశం ఉంది. అందుకే ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, ఉపగ్రహ పర్యవేక్షణ, ప్రమాద మ్యాపింగ్, శాస్త్రీయ ఇంజనీరింగ్ చర్యలు అత్యంత కీలకంగా మారుతున్నాయి. నేపాల్-టిబెట్ సరిహద్దులో హిమానీనదం విస్ఫోటనం కారణంగా భోటేకోశి, త్రిశూలి నదుల్లో భారీగా వరదలు సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనతో మధ్య నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. అడపాదడపా కురుస్తున్న భారీ వర్షాలు, టిబెట్‌లో నదీ మూల ప్రాంతానికి సమీపంలో కొత్తగా తాత్కాలిక సరస్సు ఏర్పడటంతో భోటేకోశి నదిలో నీటిమట్టం మళ్లీ పెరిగినట్లు సమాచారం. దీంతో దిగువ ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తత ప్రకటించారు. నేపాల్‌లో జరిగిన ఈ ఘటనతో ఇప్పుడు భారత హిమాలయ ప్రాంతాల్లో ఉన్న హిమానీనద సరస్సుల భద్రతపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సీనియర్ సలహాదారు ఒకరు తెలిపిన వివరాల ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలోని 11 నదీ పరీవాహక ప్రాంతాల్లో సుమారు 28,000 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వాటిలో దాదాపు 7,500 సరస్సులు భారతదేశంలోనే ఉన్నట్లు అంచనా. ఒక్క గంగా నదీ పరీవాహక ప్రాంతంలోనే 4,700కు పైగా హిమానీనద సరస్సులు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే వీటిలో కొన్ని సరస్సులు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు 195 నుంచి 200 సరస్సులను అధిక ప్రమాదం ఉన్న సరస్సులుగా గుర్తించినట్లు సమాచారం. నేపాల్‌లోని ఘటనలో సహజ పరిస్థితులతో పాటు మానవ కార్యకలాపాలు కూడా నష్టాన్ని పెంచినట్లు నిపుణులు పేర్కొంటున్నారు. టిబెట్, నేపాల్‌లోని పర్వత ప్రాంతాల్లో పర్యావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టడం, నదుల సహజ ప్రవాహ ప్రాంతాల్లో నివాసాలు ఏర్పడటం వంటి కారణాలు ప్రమాద తీవ్రతను పెంచే అవకాశం ఉంది. అదేవిధంగా, ఇజీస చిజీసనితినిణ ఄూబబిၤప (ఇచా) సకాలంలో పనిచేయకపోతే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు తగినంత సమయం లభించదు. దీంతో ప్రాణ, ఆస్తి నష్టం మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. భారత హిమాలయ ప్రాంతంలోని ప్రమాదకర హిమానీనద సరస్సులు పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. హిమాలయ ప్రాంతాల్లోని సరస్సులు పొంగిపొర్లితే ప్రభావం కేవలం పర్వత ప్రాంతాలకే పరిమితం కాకపోవచ్చు. భారీ మొత్తంలో నీరు, మట్టి, రాళ్లు దిగువకు ప్రవహించి నదుల నీటిమట్టాన్ని ఒక్కసారిగా పెంచవచ్చు. ప్రత్యేకంగా నేపాల్ లేదా సిక్కిం ప్రాంతాల్లో భారీ వరదలు సంభవిస్తే కోసి, గండక్, తీస్తా వంటి నదుల ద్వారా నీరు దిగువ మైదాన ప్రాంతాలకు చేరే ప్రమాదం ఉంటుంది. దీంతో ఉత్తర బీహార్‌లోని సుపాల్, సహర్సా, మధుబని, చంపారన్ వంటి ప్రాంతాలు, అలాగే ఉత్తర బెంగాల్‌లోని జల్పైగురి, సిలిగురి, డార్జిలింగ్ టెరాయ్ ప్రాంతాల్లో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. ప్రమాదకర సరస్సులను పర్యవేక్షించేందుకు అధికారులు పలు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం.ధిక ప్రమాదం ఉన్న సరస్సుల చుట్టూ ప్రమాద ప్రాంతాలను గుర్తించి, అక్కడ కొత్త నిర్మాణాలు, నివాసాలను నియంత్రించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సరస్సుల్లోని నీటిని సురక్షితంగా బయటకు పంపేందుకు చెక్‌డ్యామ్‌లు, డ్రైనేజీ వ్యవస్థలు, నీటి మళ్లింపు నిర్మాణాలు వంటి చర్యలను పరిశీలిస్తున్నారు.అధిక ప్రమాదం ఉన్న సరస్సుల్లో ఆటోమేటిక్ ముందస్తు హెచ్చరిక సెన్సార్లను ఏర్పాటు చేసే ప్రణాళికలు ఉన్నాయి. నీటి మట్టం, ఉష్ణోగ్రత, ఇతర మార్పులను నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ప్రమాదాన్ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఉపగ్రహ పర్యవేక్షణ ద్వారా సరస్సుల పరిమాణం, నీటి మట్టం, పరిసర ప్రాంతాల్లో మార్పులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అధిక ప్రమాదం ఉన్న హిమానీనద సరస్సుల వద్ద రాబోయే రెండేళ్లలో ఆటోమేటిక్ ముందస్తు హెచ్చరిక సెన్సార్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఇలాంటి వ్యవస్థలు పూర్తిస్థాయిలో అందుబాటు లోకి వస్తే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి దిగువ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయడం, అవసరమైతే ఖాళీ చేయించడం సులభమవుతుంది.

# మాట ఒక వరం... నిర్లక్ష్యమే అపకారం!

**మానవ నాగరికత పరిణామ క్రమంలో భాష, సంభాషణ వహించిన పాత్ర అత్యంత విలక్షణమైనది. ఆధునిక సామాజిక వ్యవస్థలో మనిషి ఉనికిని, వ్యక్తిత్వాన్ని, సమాజంలో అతని గౌరవాన్ని నిర్ణయించేది అతను మాట్లాడే నోటి మాటలే. బాహ్య రూపం ఎంత అందంగా ఉన్నంత మాత్రాన ఏ మనిషీ శాశ్వతమైన ఆదరణను పొందలేడు; కానీ, ఎదుటివారి మనసును స్పృశించే మృదువైన సంభాషణతో ఇతరుల హృదయాలను సులువుగా గెలుచుకోగలడు. అందుకే, మనిషి వద్ద ఉన్న అత్యంత శక్తివంతమైన సాధనం లేదా ఆయుధం కత్తి, తుపాకీ ఏమాత్రం కాదు, కేవలం నోటి నుండి వెలువడే ప్రతి మాట మాత్రమే.**

మాటకున్న అపారమైన శక్తిని సరిగ్గా అర్థం చేసుకున్న వ్యక్తి, జీవితంలో ఎదురయ్యే అత్యంత ప్రతికూల పరిస్థితులను సైతం తనకు అనుకూలంగా మలచుకుని గొప్ప విజయాన్ని సాధిస్తాడు. అదే సమయంలో, మాటల కుటుంబ జీవితంలోనైనా సరైన సమయంలో, ఎంతో సమర్థవంతమైన పద్ధతిలో మాట్లాడే వైఖరి అత్యంత సంక్లిష్టమైన సమస్యలను సైతం సుసాధ్యం చేస్తుంది. మన ప్రవర్తనలో ఏదేని పొరపాటు జరిగినప్పుడు హృదయపూర్వకంగా పలికే ఒక్క చిన్న క్షమించండి అనే మాట సంవత్సరాల తరబడి కొనసాగే తీవ్రమైన వివాదాలను ఎంతో సులువుగా పరిష్కరిస్తుంది. అలాగే, ఎదుటివారి సాయాన్ని మనస్ఫూర్తిగా గుర్తించి చెప్పే ఒక చిన్న ధన్యవాదాలు అనే పదం కుటుంబ, సామాజిక అనుబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. మాటలో మృదుత్వం, స్పష్టత, నిజాయితీ, మరియు సమయస్ఫూర్తి సమపాళ్లలో ఉన్నప్పుడు అది సమాజంలో మనుషుల హృదయాలను గెలుచుకునే ఒక గొప్ప సాంస్కృతిక కళగా రూపాంతరం చెందుతుంది.అయితే, అదే మాటను సరైన విచక్షణ లేకుండా, బాధ్యతారహితంగా ఉపయోగిస్తే సమాజానికి జరిగే నష్టం వర్ణనాతీతంగా ఉంటుంది. విల్లు నుంచి వేగంగా విడుదలైన బాణం తిరిగి వెనక్కి రానట్లే, నోటి నుంచి వెలువడిన కఠినమైన పదం ఎంత ప్రయత్నించినా మళ్లీ వెనక్కి తీసుకోలేము. తీవ్రమైన కోపంలో అనాలోచితంగా మాట్లాడే ఒక్క మాట, ఏళ్ల తరబడి ఎంతో ప్రాణప్రదంగా పెంచుకున్న స్నేహాన్ని క్షణాల్లో నాశనం చేయగలదు. తల్లిదండ్రులు తమ పిల్లలపట్ల కఠినంగా ప్రవర్తిస్తూ అనే అనాలోచిత మాటలు, వారి చిన్నారి మనస్సులలో ఎప్పటికీ మాయని

నాయకులు మాట్లాడినప్పుడు, దేశంలో ప్రాంతీయ, సామాజిక శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలుగుతుంది.

ఈ రకమైన అనర్థాల నుంచి సమాజాన్ని కాపాడుకోవడానికి నిజమైన పరిష్కారం ఏమిటి? అసలు మాట్లాడటమే మానేసి పూర్తి మౌనం పాటించడం సరైన పద్ధతా? కచ్చితంగా కాదు. ఎందుకంటే అవసరమైన చోట మాట్లాడకపోవడం కూడా తీవ్ర అన్యాయాలకు, అసత్యాలు ప్రబలడానికి దోహదం చేస్తుంది. అసలైన వివేకం ఏమిటంటే మాట్లాడే ముందు లోతుగా ఆలోచించడం. ఏదైనా పలికే ముందు కనీసం మూడుసార్లు ఆలోచించు అనే ప్రాచీన మార్గదర్శకం నేటి ఆధునిక డిజిటల్ సమాజానికి ఎంతో అత్యవసరం. మనం మాట్లాడే మాట నిజమేనా, అది ఇప్పుడు మాట్లాడటం అవసరమా, అందులో ప్రేమ దయ ఉన్నాయా అని నిమిషం ఆలోచిస్తే మెజారిటీ గొడవలు నివారించబడతాయి. గౌతమ బుద్ధుడు బోధించిన సమ్యక్ వాక్కు సూత్రం ప్రకారం మన ప్రతి మాట సత్యంగా, ప్రయోజనకరంగా ఉండాలి. మాటను బాధ్యతగా వాడినవాడే సమాజంలో నిజమైన విజేత.జీవితంలో మనిషి సాధించే విజయాలైనా, అనుకోకుండా కోల్పోయే విలువైన మానవ సంబంధాలైనా రెండింటికీ మూలాధారం మన నోటి మాటలే. మాటల్లోనే మన సంస్కారం, మానవత్వం



విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా ఉంటూ, విచక్షణ లేకుండా మాట్లాడే వ్యక్తి తనను ఎంతో ఆప్యాయంగా ప్రేమించేవారిని కూడా శాశ్వతంగా దూరం చేసుకుంటాడు. నోటి మాటతో గొప్ప సామ్రాజ్యాలను కూడా సులువుగా గెలవొచ్చు, అదే మాటతో మనుషుల మనస్సులను శాశ్వతంగా కోల్పోవచ్చు అనే ఈ ప్రకటన కేవలం ఒక నానుడి కాదు, తరతరాలుగా అనుభవజ్ఞులైన మన పెద్దలు సామాజిక అనుభవాల నుంచి క్రోడీకరించి మనకు అందించిన మహోన్నత జీవిత సత్యం.మన ప్రాచీన భారతీయ సంస్కృతిలో వాక్కు బ్రహ్మ స్వరూపం అని ఎంతో ప్రాధాన్యతతో పేర్కొన్నారు. అంటే మాట అనేది కేవలం ఒక నిరర్థక శబ్దం మాత్రమే కాదు, అది మనిషి అంతరంగాన్ని, ఆత్మజ్ఞానాన్ని, భావోద్వేగాలను ఇతరులకు అందించే శక్తివంతమైన వాహనం. భిన్నమైన హృదయాల మధ్య బలమైన అనుబంధాల వంతెనను నిర్మించేది ప్రధానంగా సంభాషణే. ఉదాహరణకు, ఒక తల్లి తన బిడ్డ కష్ట కాలంలో ఉన్నప్పుడు పలికే ఓదార్పు మాటలు, ఆ బిడ్డ జీవితాంతం ఎలాంటి భయాలు లేకుండా ధైర్యంగా నిలబడేందుకు అద్భుతమైన కొండంత అండగా నిలుస్తాయి. నిరంతరం పరాజయంలో కుంగిపోతున్న ఒక నిరాశానిస్పృహల్లో ఉన్న విద్యార్థికి గురువు అందించే ఒక్క చిన్న ప్రోత్సాహకరమైన వ్యాఖ్య, అతనిలో నూతన ఉత్తేజం నింపి అసాధారణమైన వ్యక్తిగా రూపుదిద్దుకునేలా చేస్తుంది. నాయకత్వ రంగంలోనూ, పత్రికా రంగంలోనూ స్ఫూర్తిదాయకమైన మాటలే వేలాది మంది ప్రజలను ఒకే ఆశయ సాధన వైపు నడిపిస్తాయి. ప్రతికూల పరిస్థితుల్లో కూడా మహాత్మా గాంధీ పలికిన ప్రతీ మాటలోనూ సత్యం, అహింస, స్పష్టత నిండి ఉండటం వల్లే ఆయన పిలుపు ఒక లలితమైన మాట రూపంలో దేశవ్యాప్తంగా అపారమైన విప్లవాత్మక చైతన్యాన్ని రగిలించింది.వ్యాపార రంగంలోనైనా, రాజకీయ వేదికలపై అయినా, లేదా అనునిత్యం గడిచే

గాయాలుగా మిగిలిపోతాయి. అలాగే, వైవాహిక జీవితంలో భార్యాభర్తల మధ్య జరిగే సన్నని స్పర్థల్లో పలికే కటువైన నిందలు, ఎంతటి బలమైన మానసిక బంధాలనైనా శాశ్వతంగా బీటలు వారేలా చేస్తాయి.

వర్తమాన డిజిటల్ యుగంలోనూ మనం రోజువారీ వార్తల్లో విచారకరమైన సంఘటనలు చూస్తూనే ఉన్నాం.సోషల్ మీడియాలో విచక్షణ లేకుండా నమోదు చేసే ఒక ప్రతికూల వ్యాఖ్య, ఒక అమాయక వ్యక్తి సామాజిక గౌరవాన్ని నిమిషాల్లో మట్టికరిపిస్తుంది. కార్యాలయాల్లో సహోద్యోగుల ప్రతిభను తక్కువ చేసి మాట్లాడటం వల్ల బృంద స్ఫూర్తి దెబ్బతింటుంది. అదే సమయంలో, ప్రజల మధ్య విభజన రేకెత్తించేలా

ప్రతిబింబిస్తాయి. ప్రతి రోజూ మాట్లాడే ప్రతీ పదాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించి మృదువుగా వాడినప్పుడే మానవ సమాజంలో శాంతి, సమరస్యాలు వర్ధిల్లుతాయి.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

## జాతీయ జెండాకు అవమానంపై మూల్యం తప్పదు

### ఖలిస్థానీ వేర్పాటువాదులకు కిరణ్ రిజిజు హెచ్చరిక



న్యూయార్క్‌లో భారత జాతీయ జెండాను అవమానించిన ఖలిస్థానీ వేర్పాటు వాదులకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఇలాంటి వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఎక్స్ వేదికగా హెచ్చరించారు. న్యూయార్క్‌లో మ్యాడిసన్ స్క్వేర్ గార్డెన్ వేదికగా జరిగిన సభలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ హాజరైన సందర్భంగా స్టేడియం బయట జరిగిన ఈ ఘటన తాలూకు వీడియోను మంత్రి నెట్టింట షేర్ చేశారు. 'ఆర్ఎస్ఎస్‌ను లేదా బీజేపీని విమర్శించే హక్కు మీకు ఉందని మేము ఎప్పటి నుంచో చెబుతూనే ఉన్నాము. కానీ మా దేశాన్ని అవమానించవద్దు. మీరు ఓ విషయాన్ని జాగ్రత్తగా వినండి. మా దేశాన్ని, జెండాను అవమానిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు' అని కేంద్ర మంత్రి తన పోస్టులో వార్నింగ్ ఇచ్చారు. వీడియోలో కనిపించిన దాని ప్రకారం, స్టేడియం బయట ఖలిస్థానీలు నానా రభసా సృష్టించారు. ఓ వ్యక్తి తన కాలికి భారత జాతీయ జెండాను చుట్టుకుని అటూ ఇటూ ఊపుతూ అవమానించాడు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని నెట్టింట పలువురు డిమాండ్ చేశారు. నిందితులను గుర్తించాలని యూఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్ఎస్ సంస్థ 100 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో ంఊఇంఅ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటైన ఈ సభలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగించారు. అమెరికాలో ఉంటూ ఉపాధి పొందే వారు కర్మ భూమి పట్ల తమ బాధ్యతను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. వివిధ దేశాల్లో హిందువులు బాధ్యతాయుత జీవనంతో ఆదర్శవంతంగా నిలవాలని అన్నారు.

## రాష్ట్రపతి భద్రతాధికారి రిషభ్ సింగ్ రాజీనామా

### వ్యక్తిగత కారణాలతోనే అంటూ ప్రచారం

న్యూఢిల్లీ: రాష్ట్రపతి 'ఎయిడ్-డి-క్యాంప్ మేజర్ రిషభ్ సింగ్ సాంబ్యాల్ అనూహ్య రాజీనామా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ద్రౌపదీ ముర్ము అధికారిక కార్యక్రమాలు, పర్యటనల్లో ఆమె పక్కన కనిపించే ఆర్మీ అధికారికి సోషల్ మీడియాలో క్రేజ్ ఉంది. తాజాగా ఆయన ముందస్తు పదవీ విరమణ చేయడం చర్చనీయాంశమైంది. 12 ఏళ్లపాటు సైన్యంలో పని చేసిన రిషభ్ వ్యక్తిగత కారణాలతో ఆర్మీని వీడినట్లు పేర్కొన్నారు. 32ఏళ్ల రిషభ్ 2014లో నేషనల్ డిఫెన్స్ అకాడమీ లో చేరారు. మిలిటరీ స్టడీస్, డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అభ్యసించారు. '4 పారా స్పెషల్ ఫోర్సెస్'లో పనిచేశారు. ఇందులో ప్రఖ్యాత 'బలిదాన్ బ్యాడ్జ్'ను పొందారు. 2021 గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో కెప్టెన్‌గా 'జాట్ రెజిమెంట్' దళానికి నాయకత్వం వహించారు. ఆ ఏడాది జాట్ రెజిమెంట్ ఉత్తమ మార్చింగ్ కంటింజెంట్ ట్రోఫీని గెలుచుకోవడంతో రిషభ్ సింగ్ పేరు మార్మోగింది. అనంతరం 2023లో ఆయన రాష్ట్రపతి ఏడీసీగా ఎంపికయ్యారు. అప్పటి నుంచి ఆయన కెరీర్ కీలక మలుపు తిరిగింది. రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాల్లో తరచూ కన్పించడం, ప్రొటోకాల్‌ను అనుగుణంగా భద్రతా విధులను సమర్థంగా నిర్వర్తించడంతో ఆ మధ్య సామాజిక మాధ్యమాల్లో రిషభ్ వైరల్‌గా మారారు. నెటిజన్లు ఆయనకు 'నేషనల్ క్రష్' అనే ట్యాగ్‌ను కూడా ఇచ్చారు. ఇప్పుడు ఉన్నట్టుండి ఆయన పదవి నుంచి వైదొలగడం నెట్టింట చర్చకు దారితీసింది. అయితే, వ్యక్తిగత, కుటుంబపరమైన బాధ్యతల కారణంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## అదుపు తప్పి పలు వాహనాలనపు ఢీకొన్న ట్రక్కు

న్యూఢిల్లీ: నొయిడా జిల్లాలోని జేవార్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా ప్రయాణిస్తున్న ట్రక్కు.. కారు సహా పలు వాహనాలను ఢీకొనడంతో నలుగురు మృతిచెందారు.నొయిడాలోని జేవార్ సమీపంలో యమునా రహదారిపైన ఓ ట్రక్కు అతివేగంగా ప్రయాణిస్తోంది. ఇంతలో అదుపుతప్పిన ట్రక్కు డివైడర్‌ను ఢీకొట్టి, అవతలి వైపు రోడ్డుమీదికి దూసుకెళ్లింది. అటువైపుగా వస్తున్న పలు వాహనాలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడినట్టు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.





# రావిర్యాలలో వైభవంగా శ్రీ సూర్య గిరి ఎల్లమ్మ ఘట్టం ఊరేగింపు...!

## అంబోజి శ్రీకాంత్ యాదవ్ గృహం నుంచి ప్రారంభమైన అమ్మవారి ఘట్టం

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాలలో శ్రీ సూర్యగిరి రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా అమ్మవారి ఘట్టాన్ని గ్రామ పూర్వీధులనుండి ప్రారంభిస్తారు, ఈ కార్యక్రమం తరతరాల నుంచి వస్తున్న ఆనవాయితీ ఈ సంవత్సరం అంబోజి శ్రీకాంత్ యాదవ్ గృహం నుండి అమ్మవారి ఘట్టాన్ని ప్రారంభించారు గ్రామ ప్రధాన దారుల నుండి, గ్రామ బొడ్రాయిలను, దర్శించుకుంటూ గ్రామంలోని పూరవిధులనుండి బయలుదేరి చివరకు ఎదాస్థితిలో అమ్మవారి ఘట్టాన్ని ఉంచుతారు. అమ్మవారి ఘట్టం ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు కేరళ బ్యాండ్ వాయిద్యాలు గ్రామ ప్రజలను అల్లరింపజేశాయి ప్రతి గడపకు అమ్మవారికి శాఖ పెట్టి అమ్మవారి దీవెనలు పొందారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామంలో ఉన్న భజన మండలిలు, యువజన సంఘాలు, గ్రామ యువకులు, పెద్ద గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### బీజేపీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నాంపల్లిలోని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ తెలిపారు. ఈ ఘటనను ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన చర్యగా అభివర్ణిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్‌లో నియంతృత్వ ధోరణులు ఇంకా కొనసాగుతున్నాయని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం, భిన్నాభిప్రాయాలను బెదిరింపులతో అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని విమర్శించారు. బీజేపీ నాయకుడు, మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేయడాన్ని కూడా తప్పుబట్టారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులను నిర్బంధించడం ద్వారా బీజేపీ శ్రేణులను భయపెట్టలేరని స్పష్టం చేశారు. బీజేపీ కార్యాలయాలపై దాడులు, నాయకుల నిర్బంధంతో తమ పార్టీ వెనక్కి తగ్గదని అన్నారు. దాడులు జరిగితే ఎదుర్కొంటామని, నిర్బంధిస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నిస్తామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కులు, భావప్రకటన స్వేచ్ఛను కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు. అధికార పార్టీ తమపై ఎలాంటి ఒత్తిళ్లు తీసుకువచ్చినా ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించే ప్రభుత్వానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

## హాల్ మార్క్ ట్రెజర్‌లో ఘనంగా శ్రీ అభయ మహా గణపతి విగ్రహ ప్రతిష్ఠ

### వేద మంత్రోచ్ఛారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆధ్యాత్మిక వేడుక



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** హాల్ మార్క్ ట్రెజర్ అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో శ్రీ అభయ మహా గణపతి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీనాథ్ స్వామి వారి దివ్య మార్గదర్శకత్వంలో, హాల్ మార్క్ బిల్డర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల ఆధ్యాత్మిక వాతావరణం మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. పరమపూజ్య శ్రీశ్రీశ్రీ 108 చంద్రశేఖర శివాచార్య మహాస్వాముల వారి దివ్య ఆశీస్సులతో ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భరద్వాజ ప్రవర్తక, శివాచార్య శిఖామణి, వేదాచార్య గురుకుల జ్ఞాన భాస్కర, వీరశైవ గురుకుల సంస్థాపకులు చేముగంటి బ్రహ్మేంద్రార్చి తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. హాల్ మార్క్ బిల్డర్స్ అధినేతలు శివ శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ అభయ మహా గణపతి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ఈ పుణ్యకార్యంతో హాల్ మార్క్ ట్రెజర్‌లో నివసించే ప్రతి కుటుంబానికి సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం చేకూరాలని, విఘ్నాలు తొలగి విజయాలు సిద్ధించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ మహోత్సవంలో హాల్ మార్క్ ట్రెజర్ హెచ్‌ఓడీలు, ఇంజనీర్లు, సిబ్బంది, అపార్ట్‌మెంట్ నివాసితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం భక్తులందరికీ ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హాల్ మార్క్ బిల్డర్స్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంపై అపార్ట్‌మెంట్ నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మికత, ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

## నర్స్ శిరీషకు ఘన నివాళ్ళు అర్పించిన ప్రైమ్ కేర్ హాస్పిటల్ సిబ్బంది

### సత్వరమే స్పందించిన పోలీసుల బృందాన్ని అభినందించిన హాస్పిటల్ యాజమాన్యం



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఇటీవల జరిగిన దురదృష్టకర సంఘటనలో సత్వరమే స్పందించి నిందితుడిని గంటల వ్యవధిలోనే పట్టుకున్న పోలీసు బృందానికి హాస్పిటల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా ప్రైమ్ కేర్ హాస్పిటల్ మరియు తుక్కుగూడ వైద్య యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ ఘటన సమయంలో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి పోలీసులు అందించిన సత్వర సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీసుల చర్య అభినందనీయం నిందితుడిని అతి తక్కువ సమయంలోనే గుర్తించి అదుపులోకి తీసుకోవడంలో పోలీసులు ప్రదర్శించిన వేగవంతమైన చర్య, అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. ఇది పోలీసు బృందం యొక్క అసాధారణ కృషికి నిదర్శనమని అన్నారు. మీ సత్వర జోక్యం మా ఆసుపత్రికే కాకుండా మొత్తం తుక్కుగూడ వైద్య సమాజానికి ధైర్యాన్ని, భరోసాను ఇచ్చిందని తెలిపారు.

### కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న హాస్పిటల్ యాజమాన్యం

వైద్య సమాజం ఆందోళనలో ఉన్న సమయంలో పోలీసులు స్పందించిన తీరు పోలీసు వ్యవస్థపై, న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని మరింత బలపరిచిందని పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని తగిన శిక్ష పడేలా చూడాలని కోరారు. ఇది బాధితురాలికి న్యాయం జరగడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడే వారికి హెచ్చరికగా నిలుస్తుందని హాస్పిటల్ యాజమాన్యం పేర్కొంది. అంతేకాకుండా బాధితురాలి కుటుంబానికి ఎలాంటి సహాయం కావాలన్నా ప్రైమ్ కేర్ హాస్పిటల్ అండగా నిలుస్తుందని తెలిపారు.





## నార్సింగి సర్కిల్--45లో అక్రమ నిర్మాణాల తొలగింపు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్--45 పరిధిలోని గిరిగిరిగడ్డ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఐదు అక్రమ భవనాలను అధికారులు కూల్చివేశారు. సంబంధిత నిబంధనల ప్రకారం టౌన్ ప్లానింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు. అక్రమ నిర్మాణాలపై నిఘా కొనసాగిస్తూ, నిబంధనలు ఉల్లంఘించి చేపట్టే నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కూల్చివేత చర్యలను నార్సింగి సర్కిల్--45 డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.

## పేదల సమస్యలు పరిష్కరించాలి

### రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** పేదలకు ఇళ్ల పట్టాలు, డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ సరుకులు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యుడు ఎన్. జంగయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు జాజాల రుద్రకుమార్ పాల్గొని ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూ అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, అసైన్డ్ భూములను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ దుకాణాల్లో తక్కువ ధరకు 14 రకాల నిత్యావసర సరుకులు, విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, విద్యుత్ సవరణ చట్టం, కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించకుండా విద్య, వైద్యం, ఉపాధి, నిత్యావసరాల ధరల నియంత్రణపై దృష్టి సారించాలని రుద్రకుమార్ కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు చుక్క మోహన్, బచ్చలకూర స్వామి, బి. వెంకటయ్య, యాదయ్య, బిక్షపతి, రెడ్యానాయక్, అంజయ్య, రంగస్వామి, దుర్గాప్రసాద్, అశోక్, ఇమ్రాన్, యేసు, చంద్రయ్య, నరసింహ, నరేష్, సురేష్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

### సీపీఎం గండిపేట మండల కమిటీ డిమాండ్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అర్హులైన పేద కుటుంబాలందరికీ వెంటనే ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సీపీఎం గండిపేట మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గండిపేట ఎంఆర్ఓ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకుడు మేకల అశోక్ మాట్లాడుతూ పేదలకు ఇళ్ల మంజూరులో జాప్యం చేయకుండా అర్హులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. అర్హులైన వృద్ధులకు పింఛన్లు, పేద కుటుంబాలకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని, గండిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని సీపీఎం నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కవిత, పి. పుల్లారావు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోరా గేటెడ్ కమ్యూనిటీకి నూతన కార్యవర్గం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని ఫ్లోరా గేటెడ్ కమ్యూనిటీలో నూతన కార్యవర్గ ఎన్నికలు విజయవంతంగా జరిగాయి. ఫ్లోరా అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలను గ్రేటర్ హైదరాబాద్ గేటెడ్ కమ్యూనిటీస్ ఫెడరేషన్ పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఫెడరేషన్ తరఫున ఎన్నికల అధికారిని నియమించారు. తొమ్మిది మంది డైరెక్టర్లు ఎన్నికైన అనంతరం వారు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు చేతని గోరు, ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ అల్లంరాజు, కార్యదర్శి సత్య శ్రీనివాస పవన్ కుమార్ ఖండవిల్లి, సంయుక్త కార్యదర్శి వీర శశిధర్ కంచర్ల, కోశాధికారి, రత్న నలజాల, మహిళా ప్రతినిధి జ్ఞాన దీప్తి రాయపాటి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సయ్యద్ హుస్సైన్, జాన్ వెస్లీ గుమ్మడి, నయన నాయర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలు పూర్తయిన అనంతరం నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్లను గ్రేటర్ హైదరాబాద్ గేటెడ్ కమ్యూనిటీస్ ఫెడరేషన్ ప్రధాన ప్రతినిధులు కఠారి వినోద్ కుమార్, ఆకుల శ్రీనివాస్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపిన వారు కమ్యూనిటీ అభివృద్ధి, నివాసితుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి అడ్వకేట్ గట్టు కుమార్ కార్తీక్ పర్యవేక్షించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయడంపై కమ్యూనిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టి ఫ్లోరా గేటెడ్ కమ్యూనిటీ అభివృద్ధి, నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని నివాసితులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## వేలాలలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

**మంచిర్యాల ఆగస్టు ఆగస్టు 31 క్రైమ్ (మిర్రర్ ):** జైపూర్ మండలం వేలాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ డేగ స్వప్న నగేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజలింగు, ఆర్ఐ అపర్ణ, జీపీవో భారతి, పంచాయతీ కార్యదర్శి రాకేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్‌పాస్ట్ అందజేత

**మండల పరిధిలో మొత్తం 24 పాఠశాలల్లో బ్రేక్‌పాస్ట్ ప్రారంభం కానుంది**

**గణేష్‌నగర్ పాఠశాలలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బ్రేక్‌పాస్ట్ కార్యక్రమం మంగళవారం నుంచి రాజేంద్రనగర్ మండల పరిధిలో ప్రారంభం కానున్నట్లు మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజేంద్రనగర్ మండల పరిధిలోని గణేష్న గర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభించే కార్యక్రమానికి ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 24 పాఠశాలలో మొదటి విడతగా ప్రారంమవుతున్నట్లు తెలిపారు. ఎంపియూపిఎస్ సులేమాన్‌నగర్--1, ఎంపిపిఎస్ చింతల్‌మెట్, ఎంపిపిఎస్ సులేమాన్‌నగర్--2, ఎంపిపిఎస్ ఎన్‌టిఆర్‌నగర్(యూఎం), జెడ్‌పిహెచ్‌ఎస్ ఎన్‌టిఆర్ నగర్(యూఎం), ఎంపిపిఎస్ మదీనా మజీద్, ఎంపిపిఎస్ మహమూద్‌నగర్, గవర్నమెంట్ యూపీఎస్ హసన్‌నగర్--6, హసన్‌నగర్--3, ఎంపిపిఎస్ బాబుల్‌రెడ్డినగర్, ఎంపిపిఎస్ దుర్గానగర్, ఎంపిపిఎస్ లక్ష్మిగూడ, ఎంపీపీఎస్ వాంబే కాలనీ, ఎంపిపిఎస్ పద్మశాలిపురం, జెడ్‌పిహెచ్‌ఎస్ పద్మశాలిపురం, ఎంపిపిఎస్ మధుబన్ కాలనీ, ఎంపిపిఎస్ హనుమాన్‌నగర్, ఎంపిపిఎస్ ప్రేమావతిపేట, జెడ్‌పిహెచ్‌ఎస్ గణేష్‌నగర్, ఎంపిపిఎస్ గణేష్‌నగర్, ఎంపిపిఎస్ నేతాజీనగర్, ఎంపిపిఎస్ శ్రీరామ్‌నగర్, ఎంపియూపిఎస్ గగన్‌పహాడ్, ఎంపిపిఎస్ బుద్వేల్ రైల్వే స్టేషన్ పాఠశాలలో ఈ బ్రేక్‌పాస్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## మైనర్ బాలిక కిడ్నాప్ కేసును ఛేదించిన పటాన్‌చెరు పోలీసులు




**బాలికను సురక్షితంగా గుర్తించి భరోసా కేంద్రానికి తరలింపు**


**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 31:** పోచారం గ్రామ శివారులోని సాయి దర్శన్ కాలనీలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న కుటుంబానికి చెందిన 17 ఏళ్ల బాలిక కిడ్నాప్ ఘటనపై పటాన్‌చెరు పోలీసులు వేగంగా స్పందించి బాలికను సురక్షితంగా గుర్తించారు. అనంతరం ఆమెను భరోసా కేంద్రానికి తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. రామేశ్వరం బండ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన మహ్మద్ అలీమ్ పాషా (24) తన స్నేహితులు ముద్దం రాజు, వడ్డే రాజేష్‌లతో కలిసి ఆగస్టు 30-31 అర్ధరాత్రి బాలిక కుటుంబం నివసిస్తున్న గుడిసె వద్దకు వెళ్లినట్లు ఫిర్యాదు అందింది. అక్కడ బాలిక తల్లిదండ్రులపై దాడి చేసి, అడ్డుకునేందుకు ప్రయత్నించిన బాలిక చెల్లెలిపై కూడా దాడి చేసి, బాలికను బలవంతంగా తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టి బాలిక ఆచూకీని గుర్తించి రక్షించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో ప్రధాన నిందితుడు బాలికను మాయమాటలతో నమ్మించి లైంగిక దాడికి పాల్పడినట్లు వెల్లడైనట్లు తెలిపారు. ఈఘటనపై పోలీసులు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఆచూకీ కోసం రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. మైనర్ బాలిక భద్రత, గోప్యతను దృష్టిలో ఉంచుకుని ఆమెకు సంబంధించిన వ్యక్తిగత వివరాలను పోలీసులు వెల్లడించలేదు. బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# వరుస చోరీలు కావు.. ప్రజలు ఆందోళన చెందవద్దు

**ఒకే రోజు మూడు ఇళ్లలో చోరీలు.. ఆలస్యంగా వెలుగులోకి రావడంతో వేర్వేరు తేదీల్లో ఫిర్యాదులు**

**సంఘటన స్థలాలను పరిశీలించి, విచారణ జరిపిన దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్.**

**నిందితుల కోసం మూడు ప్రత్యేక బృందాలతో గాలింపు.. త్వరలోనే పట్టుకుంటాం -ఎస్ఐ రాంబాబు**




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని శివన్నగూడెం, ఖుదాబక్ష్‌పల్లి గ్రామాల్లో తాళం వేసి ఉన్న మూడు ఇళ్లలో చోరీలు జరిగిన ఘటనలపై దేవరకొండ డిఎస్పీ శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి పెట్టారు. సోమవారం ఆయన సంఘటన స్థలాలను పరిశీలించి విచారణ చేశారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని అన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ఒకే రోజు జరిగిన చోరీలు..**

మూడు ఇళ్ల యజమానులు వేర్వేరు ప్రాంతాలలో, కొద్ది రోజుల పాటు దూర ప్రాంతాల్లో ఉండటంతో, చోరీలు జరిగిన విషయం ఆలస్యంగా వారి దృష్టికి రావడం, అనంతరం వేర్వేరు తేదీల్లో పోలీసులకు ఫిర్యాదులు అందడంతో, మండలంలో వరుస చోరీలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోందని, అయితే మూడు ఘటనలు ఒకే రోజు జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని, వరుసగా చోరీలు జరుగుతున్న పరిస్థితి లేదని మర్రిగూడ ఎస్ఐ రాంబాబు స్పష్టం చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. శివన్నగూడెం గ్రామానికి చెందిన చిలుకూరి యాదయ్య కుటుంబం ఈ నెల 25న హైదరాబాద్‌కు వెళ్లారని, ఈ నెల 28న ఇంటి పక్కన ఉన్న వారు పరిసరాలను గమనించి యాదయ్యకు సమాచారం అందించారన్నారు. దీనితో ఆయన ఇంటికి చేరుకుని పరిశీలించగా చోరీ జరిగిందని పోలీసులకు సమాచారం అందించారన్నారు. అదే గ్రామానికి చెందిన గంజి శ్రీనివాస్ కుమారుడు, కోడలు సింగపూర్ లో ఉండటంతో, వారిని చూడటానికి సుమారు 45 రోజుల క్రితం శ్రీనివాస్ కుటుంబం సింగపూర్ వెళ్లారు. ఇంటి పక్కన ఉన్న వారి ద్వారా సమాచారం తెలుసుకున్న శ్రీనివాస్, ఇంటిని పరిశీలించగా చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. ఖుదాబక్ష్‌పల్లి గ్రామానికి చెందిన కందుకూరి వినయ్ కూడా సుమారు 25 రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లారు. ఆయన ఇంటికి తాళం వేసి ఉండగా చోరీ జరిగినట్లు, పక్కింటి వారు ఆయనకు సమాచారం అందించారు. ఇలా మూడు ఇండ్ల యజమానులు ఎక్కువ రోజులు ఇళ్లకు దూరంగా ఉండటంతో, చోరీలు జరిగిన సమయాన్ని వెంటనే గుర్తించే అవకాశం లేకపోయిందని పోలీసులు తెలిపారు.

**మూడు బృందాలతో దర్యాప్తు.. నిందితులపై ప్రత్యేక నిఘా**

చోరీ ఘటనలను పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిందితులను గుర్తించి పట్టుకునేందుకు, మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు. చోరీలకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ, నిందితుల కదలికలపై నిఘా పెట్టామని, వీలైనంత త్వరగా నిందితులను గుర్తించి పట్టుకుంటామని స్పష్టం చేశారు. వేర్వేరు తేదీల్లో ఫిర్యాదులు అందడంతో వరుస చోరీలుగా భావించవద్దని, మూడు ఘటనలు ఒకే రోజు చోటుచేసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనలను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారని, నిందితులను పట్టుకునే దిశగా దర్యాప్తు వేగంగా కొనసాగుతోందని చెప్పారు.

**ప్రజల భద్రతే పోలీసుల బాధ్యత.. అప్రమత్తతతో నేరాలకు అడ్డుకట్ట**

ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్ఐ రాంబాబు భరోసా ఇచ్చారు. అదే సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఎక్కువ రోజుల పాటు ఇంటికి దూరంగా వెళ్లాల్సి వచ్చినప్పుడు, ముందుగానే పోలీసులకు సమాచారం అందించాలని, ఇంటి పక్కన ఉన్న వారికి కూడా విషయాన్ని తెలియజేయాలని కోరారు. ఇండ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా, అనుమానాస్పద కదలికలను గుర్తించడంతో పాటు, నేరాల దర్యాప్తులో కూడా అవి కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపించినా, అనుమానాస్పద కదలికలు గమనించినా, డయల్ 100 కి కానీ, స్థానిక పోలీసులకు కానీ సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటం, పోలీసులకు సమాచారం అందించడం ద్వారా, నేరాలను మరింత సమర్థవంతంగా అడ్డుకోవచ్చని ఎస్ఐ తెలిపారు. ప్రజల క్షేమం, రక్షణ కోసం పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని, పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రస్తుతం జరిగిన చోరీలపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను త్వరలోనే పట్టుకుని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాంబాబు మరోసారి భరోసా ఇచ్చారు. చిలుకూరి యాదయ్య ఇంట్లో 3 తులాల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి ఆభరణాలు, రూ.11 వేల నగదు, గంజి శ్రీనివాస్ ఇంట్లో 35 తులాల వెండి ఆభరణాలు, నాలుగు చేతి గడియారాలు, కందుకూరి వినయ్ ఇంట్లో 2 తులాల బంగారు ఆభరణాలు, 35 తులాల వెండి ఆభరణాలు చోరీ అయినట్లు ఫిర్యాదులు అందినట్లు ఎస్ఐ తెలిపారు.

# 420 హామీలు.. ఎక్కడ?



**సెప్టెంబరు 1 నుంచి 8 వరకు బీఆర్ఎస్ నిరసనలు**

**3న రైతు సదస్సులకు కేటీఆర్ హాజరు**

**హామీలపై కాంగ్రెస్ ప్రజలకు సమాధానం చెప్పాలి: జగదీశ్‌రెడ్డి**

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 31: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఉద్యమానికి సిద్ధమైంది. సెప్టెంబరు 1 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీలో బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డితో కలిసి జగదీశ్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు.

**రైతు సదస్సులకు కేటీఆర్**

సెప్టెంబరు 3న నిర్వహించే రైతు సదస్సుల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొంటారని జగదీశ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నబీమోజు నాగార్జునచారి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ధనావత్ బాలాజీ నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, కుర్ర సేవ్యా నాయక్, చౌగాని బిక్షం గౌడ్, అమరావతి సైదులు, పాశం నరసింహారెడ్డి, కొత్తమరెడ్డి, అలాకాని రమణ, సందేషి అంజన్‌రాజు, మాలవాత్ రవీందర్‌నాయక్, ఎండీ షోయబ్, ఎల్లుబెల్లి నాగరాజు, వెంకన్న యాదవ్, రాజబోయిన గోపి యాదవ్, వద్య శివ తదితరులు పాల్గొన్నారు.



## హైదర్‌గూడలో సర్ రెండో దశ అవగాహన కార్యక్రమం

**నోటీసులు అందుకున్న ఓటర్లకు హియరింగ్**

**ధ్రువపత్రాల పరిశీలన, ఓటర్ యాప్‌లో అప్రూవల్**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియ రెండో దశ అవగాహన కార్యక్రమంలో భాగంగా హైదర్‌గూడ వార్డు కార్యాలయంలో అధికారులు ప్రత్యేక హియరింగ్ నిర్వహించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు సంబంధించిన పత్రాలను అధికారులు, బీఎల్‌ఓలు పరిశీలించారు. హియరింగ్‌కు హాజరైన ఓటర్లు సూచించిన 11 రకాల ధ్రువపత్రాల్లో ఏదైనా ఒక ధ్రువపత్రాన్ని సమర్పించిన అనంతరం, అధికారులు వాటిని పరిశీలించి స్కాన్ చేసి ఓటర్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సంబంధిత వివరాలను ధ్రువీకరించి, అప్రూవల్ ప్రక్రియ చేపడుతున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఓటర్లకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, నోటీసులు అందుకున్న వారు అవసరమైన ధ్రువపత్రాలతో హియరింగ్‌కు హాజరై తమ ఓటు వివరాలను ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శి సాబాధ విజయ్ కుమార్, రాష్ట్ర యువమోర్చా నాయకులు కుక్కునూరి కిరణ్ చారి, హైదర్‌గూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సులిగె మహేందర్, కాడెం శివకుమార్ పాల్గొన్నారు. అలాగే అధికారులు జగదీశ్, బీఎల్‌ఓలు వంశీ, మహేందర్, రాణి, బత్తుల శోభన్, నిషిత, సాయి ప్రభు గౌడ్, సురేష్, వినయ్, లక్ష్మి, మౌనిక, అనురాధ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హైదర్‌గూడ ఓటర్లు హాజరై తమ వివరాలను ధ్రువీకరించుకున్నారు.

# హరిత నిర్మాణమే భవిష్యత్‌కు బాట...

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...



క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి : భారత నిర్మాణ రంగంలో పర్యావరణహిత విధానాలను ప్రోత్సహించడంలో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఇజీబీసీ ) కీలక పాత్ర పోషిస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇజీబీసీ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2003లో 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక్క గ్రీన్ బిల్డింగ్‌తో ప్రారంభమైన ఇజీబీసీ ఉద్యమం ప్రస్తుతం 20,012 ప్రాజెక్టులు, 16.33 బిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణానికి చేరిందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో 41 లక్షల గృహాలు, 11,770 వాణిజ్య ప్రాజెక్టులు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రీన్ బిల్డింగ్‌ల ద్వారా కర్బన ఉద్గారాలు సుమారు 35 శాతం, నీటి వినియోగం 40 శాతం, విద్యుత్ వినియోగం 50 శాతం వరకు తగ్గుతున్నట్లు ఇజీబీసీ అంచనా వేసింది. తెలంగాణలో సుస్థిర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్‌లో హరిత నిర్మాణాలు నిర్మాణ రంగానికి ప్రమాణంగా మారాలని ఆకాంక్షించారు. గ్రీన్ బిల్డింగ్‌లను మరింత ప్రోత్సహించేందుకు ఇజీబీసీ తో కలిసి ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఐఐ ప్రెసిడెంట్ డిజిగ్నేట్ డా. సుచిత్రా ఎల్లా, గోద్రేజ్ గ్రూప్ చైర్మన్ జమ్షెద్ గోద్రేజ్, ఐ జీ బీ సీ నేషనల్ చైర్మన్ సి. శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎ.ఆర్. ఉన్నికృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

### పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్

కూకట్ పల్లి, ఆగస్టు 31 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం కలిగే విధంగా ఇటీవల అమలు చేసిన జీవో నెంబర్ 97 కు వ్యతిరేకంగా పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎస్ బి టి ఇ టి అస్తిత్వం-నేటి సవాళ్లు-పరిష్కారం అంశంపై నేడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 10:30 కు తెలంగాణ పాలిటెక్నిక్ షిరిండ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు పూర్వ విద్యార్థి సంఘాల నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్ ను ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పాలిటెక్నిక్ జేఏసీ కన్వీనర్ జనార్ధన్, కోఆర్డినేటర్ ఆజాద్, కో కన్వీనర్ శ్రవణ్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.



## అన్ని వర్గాల అభివృద్ధికి విద్యే ప్రధాన మార్గం



### ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించేది చదువే

### అదనపు కలెక్టర్ పాండు

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 31: సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించి అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి సాధించేందుకు విద్యే ప్రధాన మార్గమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు అన్నారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ కులం, జాతి, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సంచార జాతులు, వెనుకబడిన వర్గాల తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా చదివించాలని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను మెరుగుపరుస్తోందన్నారు. సంచార, విముక్త జాతుల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలు అర్హులకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ఎంబీసీ జిల్లా అధ్యక్షుడు హనుమంతు, కార్యదర్శి వినోద్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ జెన్ జీ పోరాటం స్ఫూర్తిదాయకం, చారిత్రాత్మకం

### ప్రజాస్వామ్య పరిరక్షణకు దారి చూపిన పోరాటం

### మోదీ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలి

### ఐషీ ఘోష్, నాగరాజు






ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: ఢిల్లీలో పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువత చేపట్టిన పోరాటం స్ఫూర్తిదాయకమైనదని, చారిత్రాత్మకమైనదని ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి సహాయ కార్యదర్శి ఐషీ ఘోష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు అన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా విద్యార్థులు మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండల కేంద్రంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన 'జెన్ జీ మీట్'లో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి ఐ సి గోష్ మాట్లాడుతూ, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థి, యువత ఉద్యమం దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఒక కొత్త దిశను చూపించిందన్నారు. విద్యార్థులు తమ విద్యా, ఉద్యోగ హక్కుల కోసం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కూడా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో అవకతవకలు, నిరుద్యోగం వంటి సమస్యలపై ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ, దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం వ్యక్తిగత సమస్యలు కావని, అవి ప్రభుత్వ విధానాలతో ముడిపడి ఉన్నాయని అన్నారు. విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ వైపు నడిపించే విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ జంతర్ మంతర్ పోరాటం యువతలో ప్రశ్నించే తత్వానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజనీకాంత్ మాట్లాడుతూ, ఢిల్లీ జంతర్ మంతర్ పోరాటం స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, అధ్యాపకుల ఖాళీలు, ఫీజుల భారంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మమత ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలను నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు ఉపాధ్యక్షులు వెంకటేష్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాత్విక, జిల్లా కమిటీ సభ్యురాలు పూజిత, సుశాంత్ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ డివిజన్ నాయకులు శ్యామ్,లోకేష్ యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సల్మాన్ ఖాన్ జ్ఞాపకాలు చిరస్మరణీయం : పుట్ట మధూకర్

### 7వ రోజు కార్యక్రమంలో పుట్ట మధూకర్ నివాళులు

### పార్టీ బలోపేతానికి ఆయన సేవలు చిరస్మరణీయం

### ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ జిల్లా మహదేవ్‌పూర్ మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎండీ సల్మాన్ ఖాన్ మృతి బీఆర్ఎస్ పార్టీకి, మహదేవ్‌పూర్ ప్రాంతానికి తీరని లోటని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సల్మాన్ ఖాన్ 7వ రోజు కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి యువ నాయకుడిగా సల్మాన్ ఖాన్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేసిన సల్మాన్ ఖాన్ అకాల మరణం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని పేర్కొన్నారు. సల్మాన్ ఖాన్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పుట్ట మధూకర్ భరోసా ఇచ్చారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. సల్మాన్ ఖాన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు పాల్గొన్నారు.






## లక్ష్మిగూడ రాజీవ్ గృహకల్పలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

గండిపేట(క్రైమ్ మిర్రర్): అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మిగూడ రాజీవ్ గృహకల్ప ఫేజ్-1లో గత పది రోజులుగా నెలకొన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లకపోవడంతో బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి సమస్యను పరిశీలించారు. అవసరమైన చర్యలు చేపట్టి డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంతో బస్తీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యపై స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపిన వాటర్ వర్క్స్ అధికారులకు బస్తీ వాసులు తిరుపతి గౌడ్, శీను నాయక్, సైదుల్లా, రవీందర్, హైదర్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో డ్రైనేజీ సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వారు కోరారు.

## రాజేంద్రనగర్‌లో వ్యక్తి అదృశ్యం



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చెల్లి అజయ్ దేవ్(32) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. బండ్లగూడ జాగీర్ పరిధిలోని గండిపేట్, సంధ్యానగర్ కాలనీ, రోడ్ నంబర్ 3లో నివాసం ఉంటున్న అజయ్ దేవ్ కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రాజేంద్రనగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి అజయ్ దేవ్ ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. ఆయనకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 31: మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలోని దుర్గానగర్‌కు చెందిన కొమేర సైదమ్మ (39) పురుగుల మందు సేవించి మృతి చెందారు. సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సైదమ్మ భర్త గణేష్ మద్యం సేవించవద్దని, పిల్లలు చిన్నవారిగా ఉన్నారని సూచించడంతో ఆమె మనస్తాపానికి గురైనట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. భర్త బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఉన్న కార్బోఫురాన్ 3 శాతం పురుగుల మందును నీటిలో కలిపి సేవించినట్లు పోలీసులు తెలిపారు. విషయం గమనించిన వెంటనే ఆమె మామ కొమేర పరమేష్, కుమారుడు సాయితేజ ఆటోలో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి చికిత్స కొనసాగిస్తుండగా రాత్రి సుమారు 8 గంటలకు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి తల్లి పిట్టల జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఘటనకు దారితీసిన పూర్తి కారణాలు, ఇతర అంశాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## ఓటర్లకు నోటీసులు వచ్చిన జాబితాను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: సర్ ప్రక్రియలో భాగంగా కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామంలో ఓటర్ లిస్ట్ లో పేర్లను సవరించాలని వారికి నోటీసు వచ్చిన ఓటర్ల కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ గ్రామ సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం నోటీసులు విడుదల చేయడం జరిగింది. నోటీసులు అందిన ఓటర్లు తిరిగి వారి యొక్క పేర్లను సరి చేసుకోవాలని ఓటర్ లిస్టులో పేరు ఉండేటట్లుగా అధికారులు చొరవ చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం డి అయూబ్, ఏపీవో మల్లికార్జున్, పిల్డ్ అసిస్టెంట్ కుంపల్లి నర్సింలు, ఉప సర్పంచ్ వడ్డే వెంకటయ్య, మాజీ సర్పంచ్ బొలుసని బాల్రెడ్డి, వార్డు సభ్యులు ఎరుకలి బుచ్చయ్య, వెన్నచేటి అంజిలయ్య, కామారపు మంగమ్మ అంజిలయ్య, ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు నీల రాఘవేందర్, నాయకులు ఎర్రం అంజిలయ్య, కటికే వినోద్ కుమార్, బిఎల్ఏలు మంజుల సుమలత తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన దేవేంద్ర సామాజిక చైతన్య నాటకోత్సవాలు





**ప్రేక్షకుల హృదయాలను తట్టి లేపిన అంబేద్కర్ నాటకం**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం భక్తరామదాసు కళక్షేత్రంలో సోమవారం రాత్రి ప్రముఖ రచయిత నంది అవార్డు గ్రహీత దేవేంద్ర రచించిన సామాజిక చైతన్య నాటకోత్సవాలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులు తమ్మినేని వీరభద్రం ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ గోపీనాథ్ ప్రముఖ సాహితీవేత్త జీవన్ లు ప్రారంభ సూచకంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమానికి ముందు దేవేంద్ర రచించిన అంబేద్కర్ గీతాలను కళాకారులు ఆలపించగా అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు సిద్ధోజి కార్యదర్శి ఎం జగ్గరాజు రచయిత దేవేంద్రలు ఈ అంబేద్కర్ నాటకం ప్రాధాన్యతను వివరిస్తూ నేడు సమాజంలో జరుగుతున్న పరిణామాలను సరైన పద్ధతుల్లో అర్థం చేసుకోవడానికి ఈ అంబేద్కర్ నాటకం ఉపయోగపడుతుందని ఈ రోజు రేపు ఎల్లుండి జరగబోయే ఈ నాటకోత్సవాలను అన్ని వర్గాల ప్రజలు తిలకించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు అంబేద్కర్ నాటకం ప్రారంభంలో మా వెన్నంటి ఉంటూ మమ్మల్ని ముందుకు నడిపించిన ఘనత తమ్మినేని వీరభద్రం కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి వివిధ సామాజిక సంఘాలు ప్రజా సంఘాలు సాంస్కృతిక సంఘాలు సాహితీ సంఘాల నాయకులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జీవితం నేపథ్యంగా ఉన్నటువంటి ఈ ప్రదర్శన ఇప్పటికీ 835 ప్రదర్శనలు ప్రదర్శించి ఈ నాటకాన్ని తెలుగుతోపాటు హిందీ తమిళ కన్నడ భాషల్లోకి తర్జుమా చేసి కూడా ప్రదర్శనలు దేశవ్యాప్తంగా ప్రదర్శించడం జరిగిందని బహుళ ప్రాచుర్యంతో పాటు బహుళ ఆదరణను పొందుతున్నటువంటి నాటకం ఇదని దీన్ని ఆదరించిన ప్రజలందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు అనంతరం జరిగిన ప్రదర్శన ప్రేక్షకులను హృదయాలను తట్టి లేపుతూ ఉజ్జుక్తులను చేసింది



## ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదుపై సత్వర చర్యలు

**బాధితులకు న్యాయం అందేలా నిష్పక్షపాతంగా విచారణ చేయాలి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 31:** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు.

సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి కారణాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని ఎస్పీ తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని చట్టపరమైన పరిష్కారం అందించడమే ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో బోనాల పండుగ నిర్వహించాలి

**రోడ్లను బ్లాక్ చేయొద్దు.. డీజేలకు అనుమతి లేదు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సీఐ భీమ్ కుమార్, ఎస్ఐ కురుమూర్తి**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలో మంగళవారం జరగనున్న బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని పోలీసులు సూచించారు. ఈ మేరకు సోమవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌లో బోనాల నిర్వాహకులు, యువకులతో పీస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ భీమ్ కుమార్, ఎస్ఐ కురుమూర్తి మాట్లాడుతూ.. బోనాల పండుగ సందర్భంగా నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బోనాల ఊరేగింపుల పేరుతో రోడ్లను బ్లాక్ చేసి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని హెచ్చరించారు.బోనాల సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. డీజేల విషయంలో ఎవరితోనూ రాజీ పడే ప్రసక్తి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బోనాలు, ఘట్టాల నిర్వహణను నిర్ణీత సమయంలోనే పూర్తి చేయాలని, ఎక్కడా గొడవలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి గొడవలకు దిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బోనాల పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పండుగ విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని సీఐ, ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.



## నూతన ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు...

**క్రైం మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందించడంలో పరిగి శాసనసభ్యులు టిపిసిసి సర్ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని వారు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అయిన మంగలి లావణ్య మాట్లాడుతూ నిరుపేద రాలైన నన్ను గుర్తించి వితంతు అయినా నాకు , స్థానిక నాయకులు అవకాశం కల్పించి ఇల్లు కట్టుకునే కలను నెరవేర్చినందుకు , స్థానిక నాయకులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ బొలసాని భీమ్ రెడ్డి,ఎంపీడీవో రామకృష్ణ నాయక్, పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య,వార్డు సభ్యులు కడుమూరి రాం రెడ్డి, మోత్కూరు వెంకటేష్,రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కుల్కచర్ల మండలం అధ్యక్షులు శేరి రాంరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కుల్కచర్అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి తల్లి శేరి పద్మమ్మ గత ఎనిమిది రోజుల కిందట మరణించడం జరిగింది. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సోమవారం అధ్యక్షులు సేరి రామిరెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తినేని. సుధాకర్ రెడ్డి, కుల్కచర్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బృంగి శ్రీశైలం, కుల్కచర్ల మాజీ ఎంపిటిసి గౌడ సంఘం మండల అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్,ఎల్. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సన్నబియ్యం.. పక్కదారి?

**రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై ఆర్డీఓకు ఫిర్యాదు**

**విచారణకు సివిల్ సప్లై అధికారులకు ఆదేశం**



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 31:** పేదలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం పక్కదారి పడుతోందన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. దామరచర్ల మండలం తేట్టకుంట గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారంటూ గ్రామానికి చెందిన ధీరావత్ శ్రీనునాయక్ సోమవారం ఆర్డీఓ ఎస్.రమణారెడ్డికి ఫిర్యాదు చేశారు.తేట్టకుంటలో రేషన్ డీలర్ ఆలంపల్లి చామంతి సన్నబియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రామస్తులు గుర్తించి, పట్టుకున్న బియ్యాన్ని సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంపై అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శ్రీనునాయక్ ఆర్డీఓను కోరారు.

**ఓట్లు వేయలేదని.. బియ్యం ఇవ్వనంటూ!**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనకు ఓట్లు వేయలేదనే కారణంతో కొందరు గ్రామస్తులకు రేషన్ బియ్యం ఇవ్వనంటూ దురుసుగా మాట్లాడినట్లు ఫిర్యాదుదారు ఆరోపించారు. ప్రభుత్వం పేదల కోసం కేటాయిస్తున్న బియ్యం పక్కదారి పడితే అర్హులైన లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

**వాస్తవమైతే.. చర్యలు తప్పవు**

ఫిర్యాదుపై స్పందించిన ఆర్డీఓ రమణారెడ్డి వెంటనే విచారణ చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ఆరోపణలు విచారణలో వాస్తవమని తేలితే సంబంధిత రేషన్ డీలర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది.పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాకు గురవుతోందన్న ఆరోపణలు నిజమని తేలితే ఇది తీవ్రంగా పరిగణించాల్సిన అంశమే. అధికారులు విచారణను ఎంత వేగంగా పూర్తి చేస్తారు? ఆరోపణలు నిజమైతే బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## విద్యాభివృద్ధిలో విద్యార్థులకు బసప్ప సేవలు మరువలేనివి

**దళిత సంఘాల మండల కన్వీనర్ అశోక్ కుమార్ మండల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** విద్య అభివృద్ధిలో ఎంతోమంది విద్యార్థులకు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి వార్డెన్ ప్రధానోపాధ్యాయులు మా ఊరు గాళ్ళ. బసప్ప సేవలు మరువలేనివని దళిత యువశక్తి యువజన సంఘం మండల కన్వీనర్ అశోక్ కుమార్ మండల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ పేర్కొన్నారు. దళిత యువ శక్తి యువజన సంఘం మండల అధ్యక్షులు కార్య భరత్ కుమార్ ఆదేశాలతో పదవి విరమణ పొందుతున్న బసప్ప సారును కుల్కచర్ల మండలం కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతగళ్ల గోపాల్, గిరిజన ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి ఉపాధ్యాయులు రాజు నాయక్, స్వతంత్ర న్యూస్ రిపోర్టర్ రాఘవేందర్ చారి, అంబేద్కర్ సంఘం సలహాదారులు తుప్పలి మల్లేష్, యువ నాయకులు విడిగళ్ళ శ్రీనివాస్, ఇడిగళ్ళ అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానోపాధ్యాయులు బసప్ప పదవి విరమణ అభినందన సభ



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మావూరుగళ్ళు. బసప్ప పదవి విరమణ కార్యక్రమం నాయకుల సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు దళిత సంఘాల నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బసప్ప సారు ఉద్యోగంలో ఉండి కూడా ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వారని యువతను విద్య వైపు మల్లే విధంగా వారు ఎంతో కృషి చేశారని, వారు బోధించిన విద్యతో ఎంతోమంది విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలలో ఉన్నారని వారు గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా వారు ప్రజాసేవలో ఉండి పేద విద్యార్థులను చైతన్య పరచి ఉన్నత విద్య వైపు నడిపించాలని పలువురు సూచించారు. పదవి విరమణ అనంతరం వారు జీవితంలో కుటుంబంతో సంతోషంగా గడపాలని దేవుడు వారికి ఆయుష్షును ఆరోగ్యాన్ని ఇవ్వాలని పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండవెల్లికి చెర్ల సర్పంచ్ సీనయ్య, పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ మైపాల్ రెడ్డి, నవతెలంగాణ న్యూస్ రిపోర్టర్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చందు, సాక్షి న్యూస్ రిపోర్టర్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు బాలిరెడ్డి, సంజీవరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు అర్జీలు.. సత్వర పరిష్కారానికి ఆదేశం



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 31: మండల స్థాయి ప్రజావాణికి సోమవారం రెండు అర్జీలు అందాయి. మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు సంబంధించిన ఒక్కో దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో, నోడల్ అధికారి ఎం. శేషగిరిశర్మ తెలిపారు. అర్జీలను సంబంధిత తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌కు అందజేసి సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు.సమస్యల పరిష్కారంపై దరఖాస్తుదారులకు సంబంధిత సమాధానాలు పంపడంతో పాటు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన 26 మంది అధికారులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల బలోపేతమే లక్ష్యం




## మంచిర్యాలలో రూ.8 కోట్లతో సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభం

## 49 వేల మంది విద్యార్థులకు నిత్యం ఉదయపు అల్పాహారం

## రూ.12 కోట్లతో గోదావరి పుష్కర ఘాట్ పనులకు

## కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు శంకుస్థాపన

**మంచిర్యాల ఆగస్టు 31 (క్రైమ్ మిర్రర్) :** ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో సింగరేణి సంస్థ రూ. 8 కోట్ల సి.ఎం.ఆర్. (సీఎస్ఆర్) నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్'ను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వారు సోమవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు.

**సర్కారు బడుల్లో పెరిగిన ప్రవేశాలు**

అనంతరం పద్మనాయక ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉదయం వేళ ఖాళీ కడుపుతో బడికి రాకుండా, ఉత్సాహంగా, ఏకాగ్రతతో చదువుకునేలా బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తుండటంతో ఈ విద్యా సంవత్సరం జిల్లాలో 7 శాతం నమోదు పెరిగిందని, ఒక్క ప్రైవేట్ పాఠశాలల నుంచే దాదాపు 4 వేల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో చేరారని వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఈ సంఖ్యను మరింత పెంపొందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**3 జిల్లాల్లోని 49 వేల మంది విద్యార్థులకు లబ్ధి**

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.. కొడంగల్, మధిర, మంథని తర్వాత మంచిర్యాలలో ఈ అత్యాధునిక కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు కావడం సంతోషంగా ఉందన్నారు. హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ నిర్వహణలో మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల పరిధిలోని 17 మండలాల్లో గల 691 ప్రభుత్వ పాఠశాలల్లోని 42,450 మంది విద్యార్థులకు, 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని 6,654 మంది విద్యార్థులకు (మొత్తం 49,104 మంది) ప్రతిరోజూ వేడిగా, పరిశుభ్రమైన పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. సుమారు 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ కిచెన్‌లో ఫుడ్ ల్యాబ్, ఆర్.ఓ. ప్లాంట్, మిల్క్ ప్రాసెసింగ్, ఆటోమేటిక్ వెజిటబుల్ వాషింగ్ అండ్ కటింగ్ వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు.

**వేగంగా ఆహార తయారీ**

హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈ కిచెన్‌లోని అత్యాధునిక యంత్రాల ద్వారా గంటకు 5,400 ఇడ్లీలు, 2,000 దోశలు, 3,000 పూరీలు, అలాగే కేవలం 15 నిమిషాల్లో 1,000 మందికి సరిపడా అన్నాన్ని వండే సాంకేతిక పరిజ్ఞానం ఉందన్నారు.

**గోదావరి పుష్కర ఘాట్ పనులకు శ్రీకారం**

అనంతరం మంచిర్యాల పట్టణ గోదావరి తీరంలో రూ. 12 కోట్ల వ్యయంతో శాశ్వత ప్రాతిపదికన నిర్మించనున్న 'పుష్కర ఘాట్' పనులకు కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లకు ప్రభుత్వం రూ. 1,000 కోట్లు కేటాయించిందని, జిల్లాకు వచ్చే 20 నుంచి 25 లక్షల మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.. మంచిర్యాలలో పుష్కర ఘాట్‌తో పాటు గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం, మంచిర్యాల శ్రీ విశ్వనాథ ఆలయ అభివృద్ధికి రూ. 58 కోట్లు, గూడెం ఘాట్‌కు రూ. 9.50 కోట్లు, జిల్లాలోని ఇతర ఘాట్లకు రూ. 16.70 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం బట్టలు మార్చుకునే గదులు, మూత్రశాలలు శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎ.భాస్కర్, అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, సింగరేణి అధికారులు, ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లారీని ఢీకొని ప్రమాదానికి గురైన కారు

### మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనం

విశాఖపట్నం: విశాఖ జిల్లాలోని ఆనందపురం-పెందుర్తి సర్వీస్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గండిగుండం సత్తరువు కూడలి వద్ద ఓ కారు అదుపుతప్పి లారీని ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో మంటలు చెలరేగి క్షణాల్లోనే వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న డ్రైవర్ మంటల్లో చిక్కుకుని సజీవ దహనమైనట్లు సమాచారం. ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా కాలిపోవడంతో ఘటనాస్థలంలో భయానక పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపులోకి తీసుకువచ్చి, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ఇదిలా ఉండగా.. ప్రమాదం అనంతరం లారీకి చిక్కుకున్న నంబర్ ప్లేట్ ఆధారంగా మృతుడి వివరాలను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదానికి గురైన కారు ఏ పరిస్థితుల్లో లారీని ఢీకొట్టిందనే విషయంపై కూడా దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించి.. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు గుర్తింపు పక్రియను వేగవంతం చేస్తున్నారు.

# ప్రమాదానికి గురైన లారీ

### మంటలు చెలరేగడంతో తప్పించుకున్న డ్రైవర్

తిరుపతి: చంద్రగిరి మండలంలోని బాకరాపేట ఘాట్ రోడ్డులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మహారాష్ట్ర నుంచి తిరుపతి వైపు వెళ్లే లారీ మార్గమధ్యంలో ప్రమాదవశాత్తూ కొండను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి అక్కడికక్కడే దగ్ధమైంది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ త్రుటిలో తప్పించుకుని ప్రాణాలు నిలుపుకున్నారు. పైప్‌ల లోడ్‌తో ఓ లారీ మహారాష్ట్రలోని బరంపూర్ నుంచి తిరుపతి వైపు వెళ్తోంది. చంద్రగిరి సమీపంలోని బాకరాపేట ఘాట్ రోడ్డు వద్దకు చేరుకోగానే ప్రమాదవశాత్తూ కొండగుట్టను ఢీకొట్టింది. దీంతో లారీ ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ చాకచక్యంగా లారీ నుంచి బయటకు దూకారు. తర్వాత మంటలు వేగంగా వ్యాపించడంతో లారీ పూర్తిగా కాలిపోయింది. గమనించిన వాహనదారులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే లారీ మంటల్లో పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్ మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. చదువు సరిగా రావడం లేదనే మనస్తాపంతో 16 ఏళ్ల పదో తరగతి విద్యార్థి మల్లికార్జున్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మల్లికార్జున్ తండ్రి పెయింటింగ్ పని చేస్తూ కుమారుడిని చదివిస్తున్నాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

# మాలల ఛలో సెక్రటేరియట్
## ఉద్రిక్తత జిల్లా నుచి భారీగా తరలివెళ్లిన మాలలు

**సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో వికారాబాద్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్.**



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ రాష్ట్రంలో రోస్టర్ పద్ధతినిన సవరించాలని విద్యా ఉద్యోగ అవకాశాలలో జివో 99 వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుతో వికారాబాద్ జిల్లా నుంచి సోమవారం సెక్రటేరియట్ ముట్టడికి భారీగా తరలివెళ్లిన మాలలు నిర్భందాలను చేదించుకొని సెక్రటేరియట్ ను ముట్టడించిన వైనం రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టుల పర్వం పోలీసుల తోపులటలో జాతీయ అధికార ప్రతినిధి దార సత్యం కు తీవ్ర గాయం హాస్పిటల్ కు తరలించారు. సోమవారం ఉదయం నుండి గ్రూపులుగా సెక్రటేరియట్ వద్ద అరెస్టు చేసి హైదరాబాద్ లో వివిధ పోలీస్ స్టేషన్ లకు జిల్లా నాయకులను తరలించారు .సికింద్రాబాద్ ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర అధ్యక్షునీతో పాటు జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్ ను కూడా తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అహంకార దోరణితో తన గొయ్యి తానే తీసుకుంటున్నాడని మాలలపై కక్ష్య సాదింపు ఎందుకు అని మండిపడ్డారు. రోస్టర్ ని సవరించి మాలలకు ఇరవై లోపు రెండు పాయింట్లు కేటాయించాలని,జివో నంబర్ 99 రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని,కనీసం ఆడవాళ్ళను మహిళా పోలీసులతో అరెస్ట్ చేయించారని ,ఇది దుర్మార్గం అని వెంకటేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**మాలలపై జరిగిన పోలీసుల దాడిని ప్రజాస్వామికవాదులు ఖండించాలి**

ఈ సందర్బంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్ మాట్లాడుతూ రోస్టర్ ద్వారా మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది జీవో 99 ని రద్దుచేసి మాల గ్రూప్ - 3 లోని 26 కులాలకు న్యాయం చేయాలని అన్నారు. 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లను మాలలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ మాలల్ని అన్ని విధాలుగా విద్యా ఉద్యోగ అవకాశాలకు దూరం చేస్తున్నాడని అన్నారు. సోమవారం మాలలపై జరిగిన దాడి హేయమైన చర్య అని ప్రభుత్వం ముఖ్యమంత్రి దీనికి బాధ్యత వహించాలని రోస్టర్ విధానంలో 20 లోపు రెండు పాయింట్లు మాలలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా సెక్రెటరియట్ కు వచ్చిన మాలలపై పోలీసులు అమానుషంగా దాడి చేసి గాయపరచారని, దీనిని తీవ్రంగా ఖండిస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన తెలుపలని పిలుపునిస్తున్నాం. వచ్చే అసెంబ్లీ సమావేశాలలో రోస్టర్ ను సవరించకపోతే ప్రభుత్వంతో మాలలు యుద్ధం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా నలుమూలల నుంచి సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్కేపల్లి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కడుమూరు రాజు తాండూర్ ఎడ్ల సురేష్ జిల్లా అధికార ప్రతినిధి ఆర్ రాములు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతరాములు,జిల్లా మాలమహానాడు ముఖ్య నాయకులు శ్రీను నర్సింలు విజయ్ శ్రీకాంత్ హనుమంతు రాములు యాదయ్య వినోద్ గోపాల్ శ్రీశైలం లక్ష్మణ్ విజయ్ కుమార్ శ్రీనివాస్ జిల్లా నలుమూలల నుంచి వివిధ మండలాల నుంచి భారీ ఎత్తున సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు





# శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన: డి సి పి రాజేష్

### భక్తుల భద్రత కోసం ఎల్లమ్మ ఆలయంలో సీసీ కెమెరాలు - డీసీపీ చేతుల మీదుగా ప్రారంభం

### బోనాల పండుగ నేపథ్యంలో 24/7 పర్యవేక్షణ...



**మహేశ్వరం ప్రతినిధిక్రైమ్ మిర్రర్):** రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో జరగనున్న బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా ఏర్పాట్లను పోలీసులు పటిష్టం చేశారు. పండుగ సమయంలో ఆలయ పరిసరాల్లో జరిగే ప్రతి సంఘటనను పర్యవేక్షించడానికి మరియు ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే గుర్తించేందుకు ఆలయ ప్రాంగణంలో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 300 మంది పోలీసులు బందోబస్తుకు వచ్చారని తెలిపారు. ఈ సీసీ కెమెరాలను శంషాబాద్ డీసీపీ రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సౌకర్యాలు ఏర్పాట్లు చేశామని ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఈవో మోహన్ రావు, ఇన్స్పెక్టర్ రమేష్,ఎస్ ఐ లు సత్యనారాయణ, సైదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ -బంగ్లా సరిహద్దుల్లో భారీగా బంగారం పట్టివేత

కోల్‌కతా: భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలో అక్రమంగా దాచి ఉంచిన బంగారాన్ని బీఎస్ఎఫ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమబెంగాల్-బంగ్లాదేశ్ సరిహద్దులోని బన్‌పూర్ గ్రామంలో ఓ మహిళ కొంతకాలంగా అనుమానాస్పదంగా సంచరిస్తుండటాన్ని జవాన్లు గమనించారు. అనంతరం ఆమెపై నిఘా పెట్టి ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే మహిళ ఇంట్లో సోదాలు చేయగా.. 15.6 కిలోల బంగారం బయటపడింది. దాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ పసిడి విలువ రూ. 24కోట్లకు పైనే ఉంటుందని అధికారులు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో బంగారం సరిహద్దుకు ఎలా చేరింది? దానిని ఎవరికి ఇవ్వడానికి మహిళ ప్రయత్నిస్తుందనే వివరాలు తెలుసుకోవడానికి దర్యాప్తు చేపట్టారు. దీని వెనుక అంతర్జాతీయ స్మగ్లింగ్ నెట్‌వర్క్ ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దిశగా ఆరా తీస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# 'టాక్సిక్'పై రాజాసింగ్ తీవ్ర విమర్శలు



యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన 'టాక్సిక్' ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకొచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమాపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర విమర్శలు చేశారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదేం అశ్లీలత అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. సినీ పరిశ్రమ సమాజానికి ఉపయోగపడే మంచి సందేశాత్మక చిత్రాలు తీయాలని రాజాసింగ్ సూచించారు. దర్శకులు హింస, అశ్లీలతను మాత్రమే నమ్ముకోకుండా సమాజాన్ని దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. ధర్మం, భక్తి పెంపొందించేలా సినిమాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. టాక్సిక్ సినిమా చూడటానికి తాను థియేటర్‌కు వెళ్లానని రాజాసింగ్ తెలిపారు. అయితే సినిమాలోని అశ్లీలత, తీవ్ర హింసను భరించలేక మధ్యలోనే బయటకు వచ్చేశానని చెప్పారు. యశ్ వంటి అగ్ర కథానాయకులు కుటుంబంతో కలిసి చూసేలా మంచి సినిమాలు చేయాలని సూచించారు. సమాజంలో ధర్మం, భక్తి, బాధ్యత పెంచే చిత్రాలు అవసరమని రాజాసింగ్ అన్నారు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి', 'ఛావా' సినిమాలను ఆయన ఉదాహరణగా చెప్పారు. 'ఇరుముడి'లో ఆధ్యాత్మికత, సామాజిక బాధ్యత కనిపిస్తాయని ప్రశంసించారు. 'ఛావా'లో ధైర్యం, దేశభక్తి వంటి అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే 'టాక్సిక్' విడుదలైన తొలిరోజే నెగెటివ్ టాక్ తెచ్చుకుంది. అయినప్పటికీ వసూళ్ల పరంగా సినిమా మంచి ఫలితాలు సాధిస్తుండటం గమనార్హం.

# అది కొనేందుకే సినిమాల్లోకి వచ్చా'

తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేసిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. ఆ తర్వాత బాలీవుడ్‌లోనూ పలు మూవీస్ చేసింది. ప్రస్తుతం రామాయణ మూవీలో కనిపించనుంది. ఇటీవల రైజింగ్ భారత్ సమ్మిట్‌కు హాజరైన రకుల్.. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాను సినిమాల్లోకి రావడానికి గల కారణాన్ని వివరించింది. కేవలం కారు కొనాలనే కోరికతోనే ఇండస్ట్రీలో అడుగుపెట్టానని తెలిపింది రకుల్ ప్రీత్ సింగ్. అలా జరిగితే నా ఫ్రెండ్స్‌లో కారు కొనుక్కున్న మొదటి వ్యక్తిని నేను అవుతానని భావించానని వెల్లడించింది. అందుకే కన్నడ మూవీలో అవకాశం రాగానే ఒప్పేసుకున్నానని పేర్కొంది. ఆ సమయంలో సినీ ఇండస్ట్రీపై తనకు ఎలాంటి అవగాహన లేదని రకుల్ పంచుకుంది. రకుల్ మాట్లాడుతూ..' కాలేజీలో చదువుతున్నప్పుడే కన్నడ సినీ ఇండస్ట్రీ నుంచి అవకాశం వచ్చింది. ఎవరో నా ఫొటోలు చూసి మా నాన్నని కలిశారు. ఓ సినిమాలో నటించేందుకు నన్ను తీసుకుంటామని అడిగారు. అప్పుడు నాకేం చెప్పాలో కూడా అర్థం కాలేదు. ఆ సమయంలో సినీ ఇండస్ట్రీపై నాకు అవగాహన లేదు. అయితే ఆ సినిమాకు నాకు రూ.5 లక్షల పారితోషికం ఇస్తామని చెప్పారు. ఆ డబ్బులతో కారు కొనుక్కోవాలనుకున్నా. నా స్నేహితులందరిలో కారు ఉన్న మొదటి అమ్మాయిని నేనే అవుతా. ఆ ఒక్క కారణంతోనే సినిమా చేయడానికి అంగీకరించా' అని తెలిపింది. కాగా.. 2009లో కన్నడ చిత్రం గిల్లీతో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ.. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీ టాలీవుడ్‌లో అడుగుపెట్టింది.





# ఎన్టీఆర్ డ్రాగన్.. మరో స్టార్ నటుడి ఎంట్రీ..!

జూనియర్ ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ కాంబోలో ఓ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. ఈ మూవీకి డ్రాగన్ అనే టైటిల్ పెట్టనున్నారని ప్రచారం జరుగుతోంది. కేజీఎఫ్ తర్వాత నీల్ తెరకెక్కిస్తోన్న మూవీ కావడంతో టాలీవుడ్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే డ్రాగన్‌కు సంబంధించిన ఓ క్రేజీ టాక్ వైరలవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటుడు మనోజ్ భాజ్‌పేయి నటించనున్నారని లేటేస్ట్ బజ్ వినిపిస్తోంది. ఇప్పటికే అతన్ని మేకర్స్ సంప్రదించారని టాక్. ఓ కీలక పాత్ర కోసం మనోజ్‌ను చిత్ర యూనిట్ అడిగినట్లు తెలుస్తోంది. ఓకే అయితే వచ్చే షూటింగ్ షెడ్యూల్‌లోనే మనోజ్ ఎంట్రీ ఇస్తాడని సమాచారం. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. కాగా.. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ మూవీకి నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ యేర్నేని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.

# మిరాయి భామ కొరియన్ గాళ్‌గా మారితే..

## ట్రెండింగ్‌లో రితికానాయక్ స్టిల్స్

అశోకవనంలో అర్జుణ కళ్యాణం సినిమాలో సెకండ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరిసి తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది రితికా నాయక్. ఆ తర్వాత మిరాయి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టింది. వీటిలో ఒకటి డ్యుయెట్ కాగా.. మరో సినిమా కొరియన్ కనకరాజు. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ నేపథ్యంలో వరున్ తేజ్ హీరోగా నటిస్తున్న చిత్రం కొరియన్ కనకరాజు మేర్లపాక గాంధీ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీ ఆగస్టు 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ భామ రీసెంట్‌గా కొన్ని ఫోటోలను నెట్టింట దర్శనమిచ్చి అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. వైబ్రాంట్ ఫ్లోరల్ స్కర్ట్, వైట్ షర్ట్ వేసుకున్న రితికా నాయక్ గోల్డెన్ కలర్ జ్యువెలరీతో తళుక్కున మెరుస్తూ కెమెరాకు ఫోజులిచ్చింది. మిరాయి బ్యూటీ కొరియన్ గర్ల్‌గా మారితే ఇలా ఉంటుందని చెప్పకనే చెబుతూ కుర్రకారు గుండెలను పిండేస్తుంది రితికానాయక్. చబ్బీచబ్బీగా క్యూట్ లుక్ స్టిల్స్ సోషల్ మీడియాలో రౌండప్ చేస్తున్నాయి.



# ఆ రోజే నా సినిమా రిలీజైంది: ప్రిన్స్

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరుడు రమేష్‌బాబు కుమారుడు జయ కృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'శ్రీనివాస మంగాపురం'. ఈ మూవీలో రవీనా టాండన్ కూతురు రషా తడానీ హీరోయిన్‌గా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఈ సినిమాకు అజయ్ భూపతి దర్శకత్వం వహిం చారు. అశ్వినీదత్ సమర్పణలో పి. కిరణ్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజైన పాటలు, ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ మూవీపై టాలీవుడ్ ప్రిన్స్ మహేశ్ బాబు స్పందించారు. మా రమేశన్న వాళ్ల అబ్బాయి జయకృష్ణ హీరోగా ఎంట్రీ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది మా కుటుంబానికి చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. ఇప్పటి వరకు చూసిన టీజర్, సాంగ్స్, ట్రైలర్ చాలా చాలా బాగున్నాయని ప్రశంసించారు. ఈ క్రెడిట్ అంతా అజయ్ భూపతికి దక్కుతుందన్నారు. ఈ సినిమా జూలై 30న రిలీజ్ కానుంది.. అదే రోజు నా సినిమా రాజ కుమారుడు కూడా విడుదలైందని వెల్లడించారు. ఈ మూవీతో మీరంతా సక్సెస్ సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని మహేశ్ బాబు ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

# అటు అల్లు అర్జున్.. ఇటు రవితేజ?

ఆరేడేళ్ల క్రితం తెలుగులో పలు హిట్ సినిమాలు చేసిన పూజా హెగ్డే.. తర్వాత వరస డిజాస్టర్ల దెబ్బకు పూర్తిగా టాలీవుడ్‌లో కనిపించకుండా పోయింది. ఈమె నటించిన 'జన నాయగన్' రిలీజ్‌కి సిద్ధమైంది. కానీ ఇందులో ఈమె సీన్స్ పెద్దగా ఉండవని దర్శకుడు హెచ్.వినోద్ తేల్చేశాడు. మరోవైపు ఈమె 'శ్రీశ్రీ' అనే తెలుగు సినిమా చేస్తోంది గానీ ఇందులో దుల్కర్ హీరో. అయితే ఇప్పుడు ఈమెని వెతుక్కుంటూ మరో రెండు తెలుగు మూవీస్ వెళ్లాయట. 'రాకా' సినిమాతో బిజీగా ఉన్న అ?ల్లు అర్జున్.. మరోవైపు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలోనూ నటించబోతున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుండగా త్వరలోనే షూటింగ్ మొదలయ్యే అవకాశముంది. ఈ మూవీలో హీరోయిన్‌గా పూజా హెగ్డేని అనుకుంటున్నారట. గతంలో బన్నీ-పూజా కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురములో చిత్రాల్లో నటించారు. అప్పట్లో సక్సెస్ అందుకున్నారు గానీ ఇప్పుడు పూజా ఫామ్ ఏమంత గొప్పగా లేదు. మరి ఈమెని ఓకే చేస్తారా లేదా అనేది చూడాలి? మరోవైపు రవితేజ సరసన కూడా పూజా హెగ్డే ఛాన్స్ కొట్టినట్లు కనిపిస్తుంది. రవితేజ-శ్రీ విష్ణు హీరోలుగా ఓ మల్టీస్టారర్ చేస్తున్నారు. హసిత్ గోలి దర్శకుడు. ఈ ప్రాజెక్ట్ కోసం పూజాని ఓ హీరోయిన్‌గా అనుకుంటున్నారట. ఒకవేళ ఇది నిజమైతే కష్టకాలంలో ఈ బ్యూటీకి బంపర్ ఆఫర్ దొరికినట్లే. ఈ రెండు చిత్రాలు గనక సెట్ అయి, ఇవి హిట్ అయితే గనక పూజా మళ్లీ తెలుగులో బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది.





Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.